CELEBRATING 11th YEAR ANNIVERSARY

11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక    PEN POWER TELUGU DAILY    ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1  సంచిక : 02  పేజీలు : 8  సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ)  ప్రచురణ : కావలి, నెల్లూరుజిల్లా  గురువారం 13 నవంబర్ 2025  వెల : 5/-రూ ॥

VOLUME :1  ISSUE : 02  PAGES : 8  EDITOR : G. A. RAO ( ANAND GANTYADA )  PUBLISHED : KAVALI, NELLORE DIST,  THU 13 NOVEMBER 2025  PRICE : 5/- RS

Simultaneously Published form : ,SPSR Nellore, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa, Hyderabad, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

## 2029 నాటికి ప్రతి పేదవాడికి
# సొంతిల్లు

అన్నమయ్య జిల్లా రాయచోటిలో 'ప్రజావేదిక' కార్యక్రమం

- గృహ నిర్మాణ రంగాన్ని కుక్కలు చింపిన విస్తరిలా తయారు చేశారు: సీఎం చంద్రబాబు
- 2029 నాటికి పేదలందరికీ సొంతింటి కలను సాకారం చేస్తామని వెల్లడి
- గృహ నిర్మాణానికి ముస్లింలకు రూ.50 వేల అదనపు సాయం ప్రకటన
- గత ప్రభుత్వం ఎగ్గొట్టిన రూ.900 కోట్ల బిల్లులను చెల్లిస్తామని హామీ
- ప్రతి నియోజకవర్గంలో ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుతో మహిళలకు ప్రోత్సాహం
- ఉగాది నాటికి రాష్ట్రవ్యాప్తంగా మరో 5.9 లక్షల ఇళ్లలో గృహప్రవేశాలు
- ఇంటింటికీ సోలార్ విద్యుత్, ఇంటర్నెట్ అందిస్తామన్న ముఖ్యమంత్రి

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో 2029 నాటికి ఇల్లు లేని నిరుపేద అనేవారే ఉండకూడదని, ప్రతి ఒక్కరికీ సొంతిల్లు నిర్మించి ఇవ్వడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఇల్లు అంటే కేవలం నాలుగు గోడలు కాదని, అదొక గౌరవం, భద్రత, భవిష్యత్తుకు చిరునామా అని ఆయన అభివర్ణించారు. అన్నమయ్య జిల్లా రాయచోటిలో బుధవారం జరిగిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగించారు. రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షలకు పైగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించిన అనంతరం ఏర్పాటు చేసిన ఈ సభలో ఆయన కీలక ప్రకటనలు చేశారు.

**గత పాలనపై తీవ్ర విమర్శలు**

గత ఐదేళ్ల పాలనలో గృహ నిర్మాణ రంగాన్ని కుక్కలు చింపిన విస్తరిలా తయారు చేశారని చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. పేదలకు ఇళ్లు కట్టిస్తామని చెప్పి మాట నిలబెట్టుకోలేకపోగా, కనీసం మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేదని ఆరోపించారు. "తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం వరకు దేశంలో ఏ ప్రభుత్వం కూడా పేదలకు పక్కా ఇళ్లు కట్టించలేదు. గుడిసెలు గాలొస్తే కొట్టుకుపోయేవి. కానీ పేదవాడికి పక్కా ఇల్లు ఉండాలని ఆలోచించిన మహానుభావుడు ఎన్టీఆర్. కూడు, గూడు, గుడ్డ నినాదంతోనే టీడీపీ పుట్టింది. మేం 2014-19 మధ్య 8 లక్షల ఇళ్లు కట్టిస్తే, గత ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 4.73 లక్షల ఇళ్లను రద్దు చేసింది. సొంతంగా ఇల్లు కట్టుకున్న 2.73 లక్షల మందికి ఇవ్వాల్సిన రూ.900 కోట్లు ఎగ్గొట్టారు. ఆ బకాయిలను మా ప్రభుత్వం చెల్లిస్తుంది" అని హామీ ఇచ్చారు.

పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు తాము ఇస్తే, గత పాలకులు పట్టణాల్లో సెంటు,

వివరాలు 2లో..

# యువత కలల సాకారం కోసం కృషి చేయాలి



- అమీర్‌పేట కోచింగ్ సెంటర్లు 3 నెలల శిక్షణతోనే అవకాశాలు కల్పిస్తున్నాయి: మంత్రి నారా లోకేశ్
- అమరావతిలో 'హయ్యర్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్ - 2025'
- ముఖ్య అతిథిగా మంత్రి నారా లోకేశ్
- భారత్ 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారడమే లక్ష్యమని వెల్లడి
- ఉన్నత విద్యారంగంలో సంస్కరణలు అత్యవసరని ఉద్ఘాటన
- నైపుణ్యాల కొరతను అధిగమించేందుకు స్కిల్ సెన్సస్

పెన్ పవర్ డెస్క్:ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతతో భారతదేశం త్వరలోనే 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని, అయితే మన అసలైన లక్ష్యం దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమేనని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈ బృహత్తర లక్ష్యాన్ని వేగంగా చేరుకోవాలంటే ఉన్నత విద్యారంగంలో సమూలమైన సంస్కరణలు తీసుకురావడం అత్యవసరమని ఆయన స్పష్టం చేశారు. అమరావతిలో సీఐఐ సదరన్ రీజియన్, విట్-ఏపీ సంయుక్తంగా నిర్వహించిన 'హయ్యర్ ఎడ్యుకేషన్ కాంక్లేవ్ %-% 2025'కు లోకేశ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.'భారతదేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక

వివరాలు 2లో..

## తప్పు చేశాను.. ఇకపై చేయను..



- ఆ యాప్స్‌లో పెట్టుబడులు పెట్టి ఆర్థికంగా నష్టపోతున్నారు... ఈ విషయంలో చేసిన తప్పుకు క్షమించండి: ప్రకాశ్ రాజ్
- బెట్టింగ్ యాప్‌ల కేసులో సిట్ ఎదుట విచారణకు హాజరైన ప్రకాశ్ రాజ్
- 2016లో తాను ప్రమోట్ చేశానని, ఆ తర్వాత దానిని రద్దు చేసుకున్నానని వెల్లడి
- తెలిసి చేసినా, తెలియక చేసినా తప్పుతప్పే అన్న ప్రకాశ్ రాజ్

వివరాలు 2లో..

## దేశంలోని ఆరు ఎయిర్ పోర్టులకు బాంబు బెదిరింపులు.. రంగంలోకి బాంబు స్క్వాడ్స్

- ఇండిగో విమానాలకు బాంబు బెదిరింపు.. మెయిల్ పంపిన దుండగులు
- ఢిల్లీ, కోల్‌కతా, తిరువనంతపురం నుంచి నడుస్తున్న విమానాశ్రయాల్లో బాంబు అమర్చినట్లు బెదిరింపులు
- విమానాశ్రయ అధికారులను అలర్ట్ చేసిన అధికారులు
- విమానాన్ని ఐసోలేషన్ బేకు తరలించిన అధికారులు




పెన్ పవర్ డెస్క్:ఇండిగో విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయి. బుధవారం గురుగ్రామ్‌లోని ఇండిగో ప్రధాన కార్యాల యానికి గుర్తు తెలియని

వివరాలు 2లో..

## ఢిల్లీ పేలుడు వెనుక ఆరుగురు డాక్టర్లు..
## ఈ ఘటనలోనూ హైదరాబాదీ లింకు!



- ఢిల్లీ ఎర్రకోట వద్ద బాంబు పేలుడు
- వెలుగులోకి వచ్చిన వైట్-కాలర్ ఉగ్రవాద ముఠా
- నిందితుల్లో ఆరుగురు డాక్టర్లు, ఇద్దరు మత గురువులు
- వివిధ రాష్ట్రాల్లో 2,900 కిలోల పేలుడు పదార్థాలు స్వాధీనం
- కేసును దర్యాప్తు చేస్తున్న జాతీయ దర్యాప్తు సంస్థ NIA
- గణతంత్ర దినోత్సవం నాడే దాడికి మొదట ప్లాన్

వివరాలు 2లో..

## గుంటూరులో ఉద్రిక్తత... పోలీసులతో అంబటి రాంబాబు వాగ్వాదం



- మెడికల్ కాలేజీల ప్రైవేటీకరిస్తున్నా రంటూ వైసీపీ ఆందోళనలు
- గుంటూరులో మాజీ మంత్రి అంబటి రాంబాబు ర్యాలీకి అడ్డంకి
- అంబటి, పట్టాభిపురం సీఐ మధ్య తీవ్ర వాగ్వాదం
- సీఐ తీరుపై మండిపడిన అంబటి.. లోకేశ్ బంధువంటూ ఆరోపణ
- ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
- ప్రైవేటీకరణ ఆపే వరకు ఉద్యమం ఆగదని స్పష్టం

వివరాలు 2లో..

## ఉగ్రవాదం మన ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేదు..

ఢిల్లీ పేలుడుపై ఇజ్రాయెల్ ప్రధాని వ్యాఖ్యలు

- ఢిల్లీ కారు పేలుడు ఘటనపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పందన
- ఉగ్రవాదం మన స్థైర్యాన్ని దెబ్బతీయలేదని వ్యాఖ్య
- ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు మద్దతు ప్రకటించిన ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి



పెన్ పవర్ డెస్క్:దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకో ట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

వివరాలు 2లో..

## డబ్బు కోసమే చంద్రబాబు కుట్ర.. మెడికల్ కాలేజీల భూములు రూ.100కే అమ్మకం



- సీఎం చంద్రబాబుపై పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తీవ్ర ఆరోపణలు
- లక్షల కోట్ల విలువైన మెడికల్ కాలేజీ భూములను కట్టబెడుతున్నారని విమర్శ
- పుంగనూరులో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ర్యాలీ
- ప్రైవేటీకరణతో 2150 మెడికల్ సీట్లు కోల్పోతామని ఆవేదన
- డబ్బు ఆశతోనే చంద్రబాబు కుటుంబం కుట్ర చేస్తోందని ఆరోపణ

వివరాలు 2లో..


## నేడు ఉదయం 9 గంటలకు ఒక బిగ్ న్యూస్ వింటారు

- 2019లో ప్రాజెక్టులు నిలిపేసిన ఓ కంపెనీ ఏపీకి తిరిగొస్తోందన్న మంత్రి నారా లోకేశ్
- 'ఎక్స్' వేదికగా వెల్లడి
- ఆ సంస్థ తుపానులా ఆ సంస్థ రాష్ట్రంలోకి అడుగుపెట్టనుందని వ్యాఖ్య
- #InvestInAP హ్యాష్‌ట్యాగ్‌తో పోస్ట్ చేయడంతో పెరిగిన ఆసక్తి
- ఆ కంపెనీ ఏదనే దానిపై సర్వత్రా ఉత్కంఠ



వివరాలు 2లో..

## మోదీ డిగ్రీ వివరాలపై స్పందించండి... ఢిల్లీ వర్సిటీకి హైకోర్టు నోటీసులు




- అభ్యంతరాలు చెప్పేందుకు వర్సిటీకి 3 వారాల గడువు
- సింగిల్ జడ్జి తీర్పును సవాల్ చేస్తూ దాఖలైన అప్పీళ్లు
- పిటిషనర్లలో ఆప్ నేత సంజయ్ సింగ్, ఆర్టీఐ కార్యకర్త నీరజ్

వివరాలు 2లో..

## భూటాన్ నుంచి నేరుగా ఆసుపత్రికి ప్రధాని మోదీ... ఎర్రకోట పేలుడు బాధితులకు పరామర్శ

- భూటాన్ పర్యటన ముగించుకుని తిరిగొచ్చిన ప్రధాని మోదీ
- ఢిల్లీలోని లోక్ నాయక్ జైప్రకాశ్ ఆసుపత్రిలో బాధితులతో మాట్లాడిన వైనం
- త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష



పెన్ పవర్ డెస్క్:భూటాన్ పర్యటన ముగించుకుని నేడు దేశానికి తిరిగి వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, విమానాశ్రయం నుంచి నేరుగా ఢిల్లీలోని

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

## ఢిల్లీ పేలుడు వెనుక ఆరుగురు డాక్టర్లు.. ఈ ఘటనలోనూ హైదరాబాదీ లింకు!

దేశ రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోట సమీపంలో జరిగిన అత్యంత తీవ్రత కలిగిన బాంబు పేలుడు దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం సృష్టించింది. ఈ దాడి వెనుక డాక్టర్లు, మత గురువులు, ఇతర నిపుణులతో కూడిన ఒక 'వైట్-కాలర్ ఉగ్రవాద ముఠా' ఉన్నట్లు దర్యాప్తులో తేలడం సంచలనంగా మారింది. జైష్-ఇ-మొహమ్మద్ (%జీవవీ%), అన్సార్ ఘజ్వత్-ఉల్-హింద్ (%ూా+బం%) వంటి నిషేధిత ఉగ్రవాద సంస్థలతో ఈ ముఠాకు సంబంధాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. కాగా, ఈ పేలుడు వెనుక ఉన్న డాక్టర్లలో ఒకరు హైదరాబాద్ కు చెందిన వారు కావడం గమనార్హం. గతంలోనూ అనేక ఉగ్రదాడులకు హైదరాబాదీ లింకులు బట్టబయలయ్యాయి.జమ్మూ కాశ్మీర్, హర్యానా, ఉత్తరప్రదేశ్ పోలీసులు కేంద్ర ఏజెన్సీలతో కలిసి సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించి ఈ నెట్‌వర్క్‌ను ఛేదించారు. ఈ కేసులో భాగంగా ఏడుగురిని అరెస్టు చేశారు. వీరిలో హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఉన్న అల్-ఫలాహ్ యూనివర్శిటీకి చెందిన వైద్యులు కూడా ఉన్నారు. వివిధ రాష్ట్రాల్లో జరిపిన సోదాల్లో 2,900 కిలోలకు పైగా పేలుడు పదార్థాలు, తుపాకులు, ఇతర ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. కేసు తీవ్రత దృష్ట్యా జాతీయ దర్యాప్తు సంస్థ (%చీఆా%) దర్యాప్తును చేపట్టింది.ఈ ముఠా సభ్యులు ఎన్‌క్రిప్టెడ్ ఛానెళ్ల ద్వారా ఒకరితో ఒకరు సంప్రదింపులు జరిపినట్లు, పేలుడు పదార్థాలను రహస్యంగా రవాణా చేసినట్లు తేలింది. అల్-ఫలాహ్ యూనివర్శిటీలో 52 మంది విద్యార్థులు, సిబ్బందిని ప్రశ్నించిన తర్వాత కీలక సమాచారం లభించింది. ఈ కుట్ర వెనుక పాకిస్థాన్ హస్తం ఉన్నట్లు నిందితుల ఫోన్లలో లభించిన నంబర్ల ద్వారా అధికారులు అనుమానిస్తున్నారు.

**పేలుడు ఘటన వివరాలు**

ఎర్రకోట వద్ద జరిగిన పేలుడుకు అమ్మోనియం నైట్రేట్ ఉపయోగించినట్లు ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ (%ఖీూా%) నివేదికలో వెల్లడైంది. డాక్టర్ ఉమర్ ఉన్ నబీ అనే వ్యక్తి ఐ20 కారును నడుపుతూ ఈ దాడికి పాల్పడినట్లు, పేలుడు సమయంలో అతను కారులోనే ఉన్నట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ ఘటన అనంతరం ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు.

**ఈ కేసులోని ఆరుగురు డాక్టర్ల వివరాలు**

1. డాక్టర్ ముజమ్మిల్ గనై (35, పుల్వామా): ఈ కేసులో కీలక నిందితుడు. అల్-ఫలాహ్ యూనివర్శిటీలో డాక్టర్‌గా, ఎంబీబీఎస్ విద్యార్థులకు అధ్యాపకుడిగా పనిచేస్తున్నాడు. ఇతని అద్దె ఇంటి నుంచి 358 కిలోల అమ్మోనియం నైట్రేట్, క్రింకోవ్ అసాల్ట్ రైఫిల్, 91 తూటాలు, పిస్టల్, రిమోట్ కంట్రోల్స్ స్వాధీనం చేసుకున్నారు. జనవరి 26నే దాడి చేయాలని ప్లాన్ చేసి, రెక్కీ కూడా నిర్వహించాడు.
2. డాక్టర్ అదీల్ అహ్మద్ రాథర్ (కుల్గాం): ముజమ్మిల్, ఉమర్‌లకు అత్యంత సన్నిహితుడు. ఇతడిని ఉత్తరప్రదేశ్‌లోని సహరన్‌పూర్‌లో అరెస్టు చేశారు. శ్రీనగర్ జీఎంసీలోని తన లాకర్ నుంచి ఏకే-47 రైఫిల్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పేలుడు పదార్థాలను రవాణా చేయడంలో, దాచిపెట్టడంలో ఇతనిది కీలక పాత్ర.
3. డాక్టర్ ఉమర్ ఉన్ నబీ (పుల్వామా): పేలుడుకు ఉపయోగించిన ఐ20 కారును నడిపింది ఇతనే. దాడిని ప్రత్యక్షంగా అమలు చేశాడు. ముజమ్మిల్, అదీల్‌తో కలిసి లాజిస్టిక్స్ సమన్వయం చేశాడు.
4. డాక్టర్ షాహీన్ సయీద్ (లక్నో): ముజమ్మిల్‌కు సన్నిహితురాలు. ఫరీదాబాద్‌లోని కారు నుంచి అసాల్ట్ రైఫిల్‌ను శ్రీనగర్‌కు తరలించింది. కమ్యూనికేషన్, రసాయనాల సేకరణలో పాలుపంచుకుంది.
5. డాక్టర్ అహ్మద్ మొహియుద్దీన్ సయ్యద్ (హైదరాబాద్): చైనాలో ఎంబీబీఎస్ పూర్తి చేశాడు. రాజేంద్రనగర్‌లో షవర్మా వ్యాపారం చేస్తున్నాడు. ఇతడిని గుజరాత్ ఏటీఎస్ నవంబర్ 8న అరెస్టు చేసింది. టెలిగ్రామ్ ద్వారా ఉగ్రవాదం వైపు ఆకర్షితుడయ్యాడు. రెండు గ్లాక్ పిస్టల్స్, ఒక బెరెట్టా, 4 కిలోల రిసిన్ విషం తయారీకి వాడే పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.
6. డాక్టర్ సజాద్ మాలిక్ (పుల్వామా): ఉమర్‌కు స్నేహితుడు. ఈ కేసులో ఇతడి పాత్రపై ఆరా తీసేందుకు పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు.

ఇతర నిందితులు

షోపియాన్‌కు చెందిన ఇమామ్ ఇర్ఫాన్ అహ్మద్ యువ డాక్టర్లను ఉగ్రవాదం వైపు మళ్లించగా, మేవాత్‌కు చెందిన మౌల్వీ హాఫీజ్ మహ్మద్ ఇష్తియాక్ తన ఇంటిలో 2,500 కిలోల పేలుడు పదార్థాలను దాచినట్లు అధికారులు గుర్తించారు. విద్యావంతులను లక్ష్యంగా చేసుకుని, విద్యా సంస్థలను రిక్రూట్‌మెంట్ కేంద్రాలుగా మార్చుకుని ఈ ముఠా దేశ భద్రతకు పెను ముప్పుగా పరిణమించింది. ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని, మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## ఉదయం 9 గంటలకు ఒక బిగ్ న్యూస్ వింటారు

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ముందుకెళుతున్న కూటమి ప్రభుత్వం, మరో కీలక ప్రకటనకు సిద్ధమైంది. రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా చేసిన ఓ పోస్ట్ ఇప్పుడు రాష్ట్ర రాజకీయ, పారిశ్రామిక వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. ఐదేళ్ల క్రితం రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన ఓ ప్రముఖ కంపెనీ తిరిగి రాబోతోందని ఆయన ప్రకటించారు.

"2019లో కొత్త ప్రాజెక్టులను నిలిపివేసిన ఒక కంపెనీ, రేపు తుపానులా ఆంధ్రప్రదేశ్‌కు తిరిగి వస్తోంది. పూర్తి వివరాల కోసం ఉదయం 9 గంటలకు వేచి ఉండండి!!" అని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. 'బిగ్ అన్ వీల్' అంటూ చేసిన ఈ పోస్టుకు చ%×అజవర్×అూ్రా, చజప్రశీశింమాజూవవఎజప్రశీశింహ్రూ% అనే హ్యాష్‌ట్యాగ్‌లను జతచేశారు. రాష్ట్రంలో పరిశ్రమలకు వేగంగా అనుమతులు ఇస్తూ, పెట్టుబడులకు స్వర్గధామంగా ఏపీని తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని ఈ హ్యాష్‌ట్యాగ్‌లు ప్రతిబింబిస్తున్నాయి.కాగా, 2019లో రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత పలు కంపెనీలు తమ కార్యకలాపాలను నిలిపివేయడం లేదా ఇతర రాష్ట్రాలకు తరలివెళ్లడం జరిగిందనే విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ఆగిపోయిన ప్రాజెక్టులను పునఃప్రారంభించడం, కొత్త పెట్టుబడులను ఆకర్షించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది.ఈ నేపథ్యంలో, లోకేశ్ ప్రకటించిన ఆ సంస్థ ఏది? ఎంత పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టబోతోంది? అనే అంశాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సస్పెన్స్‌కు తెరపడాలంటే రేపు (గురువారం) ఉదయం 9 గంటల వరకు వేచి చూడాల్సిందే.

## మోదీ డిగ్రీ వివరాలపై స్పందించండి... ఢిల్లీ వర్సిటీకి హైకోర్టు నోటీసులు

ప్రధాని నరేంద్ర మోదీ బ్యాచిలర్ డిగ్రీ వివరాలకు సంబంధించిన వివాదంలో ఢిల్లీ హైకోర్టు బుధవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులో దాఖలైన అభ్యర్థనలపై తమ స్పందన, అభ్యంతరాలను తెలియజేసేందుకు ఢిల్లీ యూనివర్సిటీకి మూడు వారాల సమయం ఇచ్చింది. ప్రధాన న్యాయమూర్తి దేవేందర్ కుమార్ ఉపాధ్యాయ, జస్టిస్ తుషార్ రావులతో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.ప్రధాని మోదీ డిగ్రీ వివరాలను వెల్లడించాలంటూ కేంద్ర సమాచార కమిషన్ (సీఐసీ) ఇచ్చిన ఉత్తర్వులను గత ఆగస్టులో సింగిల్ జడ్జి కొట్టివేశారు. ఆ తీర్పును సవాల్ చేస్తూ ఆర్టీఐ కార్యకర్త నీరజ్, ఆమ్ ఆద్మీ పార్టీ నేత సంజయ్ సింగ్, న్యాయవాది మొహమ్మద్ ఇర్షద్ సహా పలువురు నాలుగు వేర్వేరు అప్పీళ్లను దాఖలు చేశారు. ఈ అప్పీళ్లపై ధర్మాసనం విచారణ చేపట్టింది.

గత ఆగస్టు 25న సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పులో, ప్రధాని ప్రజా జీవితంలో ఉన్నందున ఆయన వ్యక్తిగత సమాచారాన్ని వెల్లడించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రజా ప్రయోజనాలకే ప్రాధాన్యత ఉంటుందని, సమాచారంతో సంచలనం సృష్టించడం సరికాదని అభిప్రాయపడ్డారు. ఈ తీర్పునే పిటిషనర్లు ప్రస్తుతం డివిజన్ బెంచ్ ముందు సవాల్ చేశారు.వాస్తవానికి, ఆర్టీఐ కార్యకర్త నీరజ్ దరఖాస్తు మేరకు, 1978లో బీఏ ఉత్తీర్ణులైన విద్యార్థుల రికార్డులను పరిశీలించాలని సీఐసీ 2016 డిసెంబర్ 21న ఢిల్లీ యూనివర్సిటీని ఆదేశించింది. ప్రధాని మోదీ అదే సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేశారని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీ యూనివర్సిటీ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తున్నారు. కేసు తదుపరి విచారణను 2026 జనవరి 16వ తేదీకి ధర్మాసనం వాయిదా వేసింది.

# 2029 నాటికి ప్రతి పేదవాడికి సొంతిల్లు

- మొదటి పేజీ తరువాయి

గ్రామాల్లో సెంటున్నర స్థలం ఇచ్చి చేతులు దులుపుకున్నారని, అవి కూడా ఊరికి దూరంగా కొండలు, గుట్టల్లో ఇచ్చి చదును పేరుతో కోట్లు దోచుకున్నారని ధ్వజమెత్తారు. పేదలకు ఉచితంగా ఇవ్వాల్సిన ఇసుకను కూడా పందికొక్కుల్లా తిన్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

**ప్రతి ఇంటి నుంచి పారిశ్రామికవేత్త రావాలి**

ప్రజలు ఉద్యోగాలు చేసే స్థాయి నుంచి ఉద్యోగాలిచ్చే స్థాయికి ఎదగాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. "ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలి. నిన్న కనిగిరిలో ఎంఎస్‌ఎంఈ పార్కులు ప్రారంభించాం. ప్రతి నియోజకవర్గంలోనూ వీటిని ఏర్పాటు చేసి మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం. రాష్ట్రంలో డ్వాక్రా మహిళలు రూ.50 వేల కోట్లు రుణాలు తీసుకుని బాధ్యతగా చెల్లిస్తున్నారు. దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నారు. వారికి అన్ని విధాలా శిక్షణ ఇప్పించి వ్యాపారవేత్తలుగా మారుస్తాం" అని భరోసా ఇచ్చారు.

**ముస్లింలకు అదనపు సాయం.. కీలక ప్రకటనలు**

గృహ నిర్మాణ లబ్ధిదారులకు చంద్రబాబు పలు వరాలు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం పట్టణాల్లో రూ.2.5 లక్షలు, గ్రామాల్లో రూ.2 లక్షలు ఇస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం తరఫున బీసీ, ఎస్సీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు అదనంగా ఇస్తున్నామని గుర్తుచేశారు. ఇకపై బీసీలు, ఎస్సీలతో సమానంగా ముస్లిం మైనారిటీలకు కూడా గృహ నిర్మాణానికి రూ.50 వేలు అదనంగా అందిస్తామని ప్రకటించారు. దీనివల్ల ఆర్థిక స్థోమత లేక ఇళ్ల నిర్మాణాలు నిలిపివేసిన దాదాపు 6 లక్షల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని, ప్రభుత్వానికి రూ.3,220 కోట్ల భారం పడుతుందని వివరించారు.

**ఆధునిక సౌకర్యాలతో ఇళ్లు.. భవిష్యత్ ప్రణాళిక**

భవిష్యత్తులో నిర్మించే ఇళ్లను ఆధునిక సౌకర్యాలతో అందిస్తామని చంద్రబాబు తెలిపారు. "ప్రతి ఇంటికీ సోలార్ విద్యుత్ ఏర్పాటు చేస్తాం. ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా, బీసీలకు సబ్సిడీపై సోలార్ ప్యానెళ్లు అందిస్తాం. దీనివల్ల విద్యుత్ వినియోగదారులే ఉత్పత్తిదారులుగా మారతారు. ప్రతి ఇంటికీ ఇంటర్నెట్ సౌకర్యం కల్పిస్తాం. నా తల్లి పడ్డ కష్టాలు చూసే దీపం పథకం పెట్టాను. ఇప్పుడు 'దీపం 2.0' కింద ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం" అని పేర్కొన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ కుళాయి నీరు అందిస్తామని, పులివెందులతో సహా రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ తాగునీరు ఇచ్చే బాధ్యత తమదని స్పష్టం చేశారు. ఉగాది నాటికి మరో 5.9 లక్షల గృహప్రవేశాలు చేయిస్తామని, ఇల్లు లేని అర్హులందరినీ గుర్తించి స్థలాలు కేటాయిస్తామని తెలిపారు. ఉమ్మడి కుటుంబాలను ప్రోత్సహిస్తామని, పట్టణాల్లో అపార్ట్‌మెంట్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## తప్పు చేశాను.. ఇకపై చేయను..

బెట్టింగ్ యాప్స్‌లు, గేమింగ్ యాప్స్‌లలో పెట్టుబడులు పెట్టి ఎంతోమంది యువత ఆర్థికంగా నష్టపోతున్నారని, దీనివల్ల వారి కుటుంబాలు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని నటుడు ప్రకాశ్ రాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కేసులో సిట్ ఎదుట విచారణకు హాజరైన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 2016లో తాను ఒక యాప్‌న ప్రమోట్ చేశానని, అయితే ఆ యాప్ 2017లో బెట్టింగ్ యాప్‌గా రూపాంతరం చెందిందని ఆయన తెలిపారు.

వెంటనే తాను ఆ సంస్థతో ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు వెల్లడించారు. తెలిసి చేసినా, తెలియక చేసినా తప్పు తప్పేనని ప్రకాశ్ రాజ్ అన్నారు. ఈ విషయంలో తాను క్షమాపణ కోరుతున్నానని ఆయన తెలిపారు. సిట్ అధికారులకు దీనికి సంబంధించిన పూర్తి వివరాలు, డాక్యుమెంట్స్, బ్యాంకు లావాదేవీలను అందజేసినట్లు ఆయన వెల్లడించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌ల

కారణంగా ఎంతోమంది నష్టపోయి, వారి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.కష్టపడితేనే ఫలితం ఉంటుందని, కష్టపడితేనే డబ్బులు వస్తాయని కాబట్టి అందరూ కష్టపడి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేసినందుకు తనను క్షమించాలని, భవిష్యత్తులో ఇలాంటి పొరపాటు జరగకుండా చూసుకుంటానని ఆయన అన్నారు.

## యువత కలల సాకారం కోసం కృషి చేయాలి

- మొదటి పేజీ తరువాయి

వ్యవస్థగా మార్చేందుకు ఉన్నత విద్యను పునఃరూపకల్పన చేయడం' అనే థీమ్‌తో ఈ సదస్సును ఏర్పాటు చేశారని, అయితే తాను ఈ అంశంతో పూర్తిగా ఏకీభవించడం లేదని లోకేశ్ అన్నారు. "5 ట్రిలియన్ డాలర్ల లక్ష్యం మనకు అత్యంత సమీపంలో ఉంది. దానిని మనం సులభంగానే చేరుకుంటాం. కానీ, అసలు ప్రశ్న 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎలా ఎదగాలన్నదే. మానవ వనరులు, మేధోసంపద లేకుండా ఇంతటి ఆర్థికవృద్ధి అసాధ్యం. ఈ మహోన్నత లక్ష్య సాధనలో మన ఉన్నత విద్యారంగమే వ్యూహాత్మక మూలస్తంభంలా పనిచేయాలి" అని ఆయన దిశానిర్దేశం చేశారు.

**నైపుణ్యాల కొరత అతిపెద్ద సవాలు**

ప్రస్తుతం మన దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు నైపుణ్యాల కొరత అని లోకేశ్ అన్నారు. ఆర్థిక సర్వే 2023-24 ప్రకారం మన గ్రాడ్యుయేట్లలో కేవలం 51 శాతం మాత్రమే ఉద్యోగాలకు అర్హులుగా ఉన్నారని, ఇది మన యువత మేధస్సు లోపం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. "మనం బోధించే అంశాలకు, పరిశ్రమల అవసరాలకు మధ్య ఉన్న అసమతుల్యతే దీనికి ప్రధాన కారణం. మన విద్యాసంస్థల్లో 3-4 ఏళ్ల కోర్సులు పూర్తి చేసినా యువతకు ఉద్యోగాలు రావడం లేదు. కానీ, హైదరాబాద్ అమీర్‌పేటలోని కోచింగ్ సెంటర్లు కేవలం 3-4 నెలల శిక్షణతోనే వారికి అవకాశాలు కల్పిస్తున్నాయి. ఈ అంతరాన్ని పూడ్చడానికే ఉన్నత విద్యలో ప్రాథమిక మార్పులు రావాలి. డిగ్రీలతో పాటు క్రియాశీల నైపుణ్యాలపై దృష్టి సారించాలి" అని లోకేశ్ పిలుపునిచ్చారు.భారత జనాభాలో 54 శాతం మంది 25 ఏళ్లలోపు వారేనని, ఇది మనకు డెమోగ్రాఫిక్ డివిడెండ్ అని ఆయన గుర్తుచేశారు. అయితే, దక్షిణ కొరియాలో 96 శాతం, జపాన్‌లో 80 శాతం, జర్మనీలో 75 శాతం మందికి నైపుణ్య శిక్షణ ఉండగా, మన దేశంలో అది కేవలం 34.7 శాతం మాత్రమేనని ఆవేదన వ్యక్తం చేశారు. యువతను పరిశ్రమలకు అవసరమైన ప్రతిభావంతులుగా తీర్చిదిద్దినప్పుడే వారు దేశానికి నిజమైన ఆస్తిగా మారతారని అన్నారు.

**'స్కిల్ సెన్సస్'తో అంతరానికి చెక్**

ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్యాల అంతరాన్ని (స్కిల్ గ్యాప్) భర్తీ చేసేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో తమ ప్రభుత్వం 'స్కిల్ సెన్సస్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని లోకేశ్ వెల్లడించారు. "16 నెలల క్రితం ఏర్పడిన మా ప్రభుత్వం ఈ వినూత్న కార్యక్రమాన్ని నా సొంత నియోజకవర్గం మంగళగిరి నుంచే ప్రారంభించింది. దీని ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడి నైపుణ్యాలను అంచనా వేసి, లోటుపాట్లను గుర్తిస్తాం. వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి పరిశ్రమలకు సిద్ధం చేయడమే దీని లక్ష్యం. దీనికి అనుబంధంగా 'నైపుణ్యం పోర్టల్' అనే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను కూడా త్వరలో ప్రారంభిస్తాం" అని తెలిపారు.

**స్వర్ణాంధ్ర లక్ష్యంతో ముందుకు**

ప్రధాని మోదీ 'వికసిత్ భారత్' లక్ష్యానికి అనుగుణంగా, తాము 'విజన్-2047: స్వర్ణ ఆంధ్ర' డాక్యుమెంట్‌తో ముందుకు సాగుతున్నామని లోకేశ్ ప్రకటించారు. "2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను

2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడం మా లక్ష్యం. 2029 నాటికి ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడమే మా ధ్యేయం. ఇప్పటికే గత 17 నెలల్లో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధించాం. త్వరలో జరగబోయే సదస్సులో మరో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు రానున్నాయి. రాష్ట్రాలు బలంగా ఉంటేనే దేశం బలోపేతమవుతుంది" అని అన్నారు.

## డబ్బు కోసమే చంద్రబాబు కుట్ర.. మెడికల్ కాలేజీల భూములు రూ.100కే అమ్మకం

ఏపీ సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేసేందుకు చంద్రబాబు కుట్రలు పన్నుతున్నారని, లక్షల కోట్ల రూపాయల విలువైన భూములను కేవలం వంద రూపాయలకే కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.చిత్తూరు జిల్లా పుంగనూరులో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ పెద్దిరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "50 ఎకరాల మెడికల్ కాలేజీ భూముల ద్వారా రాష్ట్రానికి లక్షల కోట్ల ఆదాయం వస్తుంది. పేద విద్యార్థులు డాక్టర్లు అయ్యేందుకు అవకాశం లభిస్తుంది. కానీ, కాలేజీలను ప్రైవేటుపరం చేయడం వల్ల రాష్ట్రం సుమారు 2150 మెడికల్ సీట్లను కోల్పోతుంది" అని ఆవేదన వ్యక్తం చేశారు.

పులివెందులలో 50 సీట్లతో మెడికల్ కాలేజీ నిర్మాణం పూర్తయినా, చంద్రబాబు అడ్డుపడి నేషనల్ మెడికల్ కౌన్సిల్‌కు లేఖ రాశారని పెద్దిరెడ్డి మండిపడ్డారు. గతంలో వైఎస్ జగన్ 'నాడు%-%నేడు' కింద ఆసుపత్రులు, పాఠశాలల అభివృద్ధికి వేల కోట్లు ఖర్చు చేస్తే, ఇప్పుడు అవన్నీ మూలన పడ్డాయని అన్నారు."రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటైతే ఏటా 4500 సీట్లు అదనంగా వస్తాయి. ఐదేళ్లలో 30 నుంచి 40 వేల మంది వైద్య విద్యను అభ్యసించే అవకాశం ఉంటుంది. ఇంతటి ప్రయోజనాన్ని దెబ్బతీస్తూ, కేవలం డబ్బు ఆశతోనే చంద్రబాబు, ఆయన కుటుంబసభ్యులు, మంత్రులు ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారు" అని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆరోపించారు.

## భూటాన్ నుంచి నేరుగా ఆసుపత్రికి ప్రధాని మోదీ... ఎర్రకోట పేలుడు బాధితులకు పరామర్శ

- మొదటి పేజీ తరువాయి

లోక్‌నాయక్ జై ప్రకాశ్ నారాయణ్ ఆసుపత్రికి వెళ్లారు. ఎర్రకోట వద్ద జరిగిన కారు బాంబు పేలుడులో గాయపడి అక్కడ చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు.రెండు రోజుల భూటాన్ పర్యటన అనంతరం మధ్యాహ్నం ఢిల్లీకి చేరుకున్న ప్రధాని, ఆసుపత్రిలో బాధితులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఘటనకు సంబంధించిన వివరాలను, బాధితులకు అందుతున్న వైద్యాన్ని గురించి వైద్యులు, అధికారులను అడిగి తెలుసుకున్నారు.అంతకుముందు భూటాన్ పర్యటనలో ఉండగానే ప్రధాని మోదీ ఢిల్లీ పేలుడు ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై అత్యంత కఠినమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. "ఢిల్లీలో ఒక విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఆప్తులను కోల్పోయిన కుటుంబాల బాధను నేను అర్థం చేసుకోగలను. ఎంతో భారమైన హృదయంతో ఇక్కడికి వచ్చాను. ఈ దుఃఖ సమయంలో దేశం మొత్తం బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తుంది. మన ఏజెన్సీలు ఈ ఘటనపై సమగ్రంగా దర్యాప్తు చేస్తాయి. బాధ్యులైన వారందరినీ చట్టం ముందు నిలబెడతాం" అని భూటాన్ రాజధాని థింపులో ప్రధాని వ్యాఖ్యానించారు.దర్యాప్తు ముమ్మరం చేసిన ఎన్ఐఏమరోవైపు, ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన ఈ పేలుడు ఘటన దర్యాప్తును జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) ముమ్మరం చేసింది. కేసు విచారణ కోసం 10 మంది అధికారులతో కూడిన ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. ఎన్ఐఏ ఏడీజీ విజయ్ సఖారే నేతృత్వంలోని ఈ బృందంలో ఒక ఐజీ, ఇద్దరు డీఐజీలు, ముగ్గురు ఎస్పీలు, మిగిలిన వారు డీఎస్పీ స్థాయి అధికారులు ఉన్నారని అధికార వర్గాలు బుధవారం తెలిపాయి. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ మంగళవారం ఈ కేసు దర్యాప్తు బాధ్యతలను ఎన్ఐఏకి అప్పగించిన విషయం తెలిసిందే. కేంద్ర హోంమంత్రి అమిత్ షా మంగళవారం ఉన్నతస్థాయి భద్రతాధికారులతో సమావేశమై దర్యాప్తు పురోగతిని సమీక్షించారు.

కుట్ర వెనుక ఉన్న సూత్రధారులను వీలైనంత త్వరగా పట్టుకోవాలని కఠిన ఆదేశాలు జారీ చేశారు. "దోషులను పట్టుకోవడంలో ఏ ఒక్క అంశాన్నీ విడిచిపెట్టం" అని ఆయన స్పష్టం చేశారు. ఎన్ఐఏ, ఐబీ, ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ కలిసికట్టుగా పనిచేయాలని ఆదేశించారు.ఇది గరిష్ఠ నష్టం కలిగించే లక్ష్యంతో జరిపిన ఆత్మాహుతి దాడి అయి ఉండవచ్చని దర్యాప్తు సంస్థలు అనుమానిస్తున్నాయి. వెయ్యికి పైగా సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నామని, సోషల్ మీడియా కార్యకలాపాలను కూడా పర్యవేక్షిస్తున్నామని ఢిల్లీ పోలీసు వర్గాలు తెలిపాయి. పేలుడు జరిగిన ప్రాంతంలోని మొబైల్ ఫోన్ డంప్ డేటాను సేకరించి విశ్లేషిస్తున్నారు.ఈ ఘటన నేపథ్యంలో ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బీహార్, ముంబై నగరాల్లో హై అలర్ట్ ప్రకటించారు. రద్దీగా ఉండే ప్రాంతాలు, ప్రార్థనా స్థలాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు.

### గుంటూరులో ఉద్రిక్తత... పోలీసులతో

## అంబటి రాంబాబు వాగ్వాదం

ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరిస్తున్నారంటూ వైసీపీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసనల్లో భాగంగా గుంటూరులో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. మాజీ మంత్రి అంబటి రాంబాబు నేతృత్వంలో తలపెట్టిన ర్యాలీని పోలీసులు అడ్డుకోవడంతో ఆయనకు, స్థానిక సీఐకి మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. పోలీసుల తీరును నిరసిస్తూ వైసీపీ శ్రేణులు ఆందోళనకు దిగాయి.వైసీపీ ఇచ్చిన పిలుపు మేరకు, బుధవారం నాడు అంబటి రాంబాబు గుంటూరులోని తన నివాసం నుంచి ర్యాలీ ప్రారంభించారు. స్వామి థియేటర్ వద్దకు చేరుకోగానే, పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేసి ర్యాలీని నిలువరించారు. ఈ క్రమంలో అంబటి రాంబాబుకు, పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లుకు మధ్య మాటామాటా పెరిగింది. సీఐ తనతో దురుసుగా ప్రవర్తిస్తూ, వేలు చూపిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేశారని అంబటి ఆరోపించారు. గతంలో కూడా ఇదే అధికారి తన పట్ల ఇలాగే ప్రవర్తించారని ఆయన పేర్కొన్నారు.

**లోకేశ్ కోసమే పోలీసులు ఓవరాక్షన్: అంబటి**

ఈ ఘటన అనంతరం అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం, పోలీసుల తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "మేం 17 మెడికల్ కాలేజీల నిర్మాణం ప్రారంభిస్తే.. ఈ ప్రభుత్వం వాటిని పీపీపీ పద్ధతిలో ప్రైవేటు వ్యక్తులకు అప్పగించి పేదలకు విద్యను దూరం చేస్తోంది. దీనికి వ్యతిరేకంగా కోటి సంతకాలు సేకరించి ఉద్యమిస్తుంటే పోలీసులు అడ్డుకుంటున్నారు. చంద్రబాబు, కూటమి ప్రభుత్వం బడాబాబులకు కాలేజీలను కట్టబెట్టి లోకేశ్ జేబులు నింపుతున్నారు" అని అంబటి ఆరోపించారు.శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. "లోకేశ్ మెప్పు పొందేందుకే కొందరు పోలీసులు ఇలా ఓవరాక్షన్ చేస్తున్నారు. వారు పోలీస్ భాష మాట్లాడితే, మాకు ఆ భాష రాదా? పట్టాభిపురం సీఐ వెంకటేశ్వర్లు... లోకేశ్ బంధువు. అందుకే రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడ ర్యాలీని అడ్డుకున్నారు. మమ్మల్ని అణిచివేయాలని, లోపల వేయాలని చూస్తున్నారు. మేం దేనికైనా సిద్ధం" అని హెచ్చరించారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను ఆపే వరకు తమ ఉద్యమం ఆగదని అంబటి రాంబాబు స్పష్టం చేశారు. ఈ ఘటనతో గుంటూరులో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.

## దేశంలోని ఆరు ఎయిర్ పోర్టులకు బాంబు బెదిరింపులు.. రంగంలోకి బాంబు స్క్వాడ్స్

- మొదటి పేజీ తరువాయి

వ్యక్తులు బాంబు బెదిరింపు మెయిళ్లు పంపించారు. దేశ రాజధాని ఢిల్లీ, కోల్‌కతా, తిరువనంతపురం నుంచి నడుస్తున్న పలు విమానాల్లో బాంబు అమర్చినట్లు బెదిరింపులు వచ్చాయి. అప్రమత్తమైన ఎయిర్‌లైన్స్ అధికారులు సంబంధిత విమానాశ్రయ అధికారులను అప్రమత్తం చేశారు.

కోల్‌కతా నుంచి ముంబైకి వెళుతున్న ఇండిగో విమానంలో బాంబు పెట్టినట్లు బెదిరింపు రావడంతో, ఆ విమానంలోని 186 మంది ప్రయాణికులను కిందకు దించి, విమానాన్ని ఐసోలేషన్ బేకు తరలించారు. ఢిల్లీ, తిరువనంతపురం విమానాశ్రయాల్లో భద్రతా చర్యలను కట్టుదిట్టం చేశారు. బాంబు స్క్వాడ్ బృందాలతో ఇండిగో విమానాల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

## ఉగ్రవాదం మన ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేదు..

- మొదటి పేజీ తరువాయి

ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ కష్టకాలంలో భారత్‌కు, ప్రధాని నరేంద్ర మోదీకి తమ దేశం అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. బుధవారం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా నెతన్యాహు స్పందించారు. "ప్రియ మిత్రుడు నరేంద్ర మోదీకి, ధైర్యవంతులైన భారత ప్రజలకు.. నేను, నా భార్య సారా, ఇజ్రాయెల్ ప్రజల తరఫున బాధితుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము. ఈ దుఃఖ సమయంలో ఇజ్రాయెల్ మీకు అండగా నిలుస్తుంది" అని వివరించారు. భారత్, ఇజ్రాయెల్ ప్రాచీన నాగరికతలకు నిదర్శనాలని, శాశ్వత సత్యాలపై నిలబడినవని ఆయన పేర్కొన్నారు. "ఉగ్రవాదం మన నగరాలపై దాడి చేయగలదేమో కానీ, మన ఆత్మలను ఎప్పటికీ కదిలించలేదు. మన దేశాల వెలుగు.. శత్రువుల చీకటిని మించి ప్రకాశిస్తుంది" అని నెతన్యాహు తన సందేశంలో ఉద్ఘాటించారు.ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి గిడియాన్ సార్ కూడా ఈ దాడిని ఖండించారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతూ, ఉగ్రవాదంపై పోరాటంలో భారత్‌కు తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన ప్రమాణ స్వీకారం





**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ నవంబర్ 12.** కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ గార్ల సారథ్యంలో.. కోవూరు మండల క్లస్టర్, యూనిట్ , బూత్ ఇన్చార్జిల ప్రమాణ స్వీకార కార్యక్రమం వైభవంగా సాగుతోంది. కోవూరు పట్టణంలోని రుక్మిణి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బుచ్చి మున్సిపాల్ చైర్పర్సన్ మోర్ల సుప్రజా మురళి వైస్ చైర్మనులు కౌన్సిలర్లు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. ఒకే రోజు దాదాపు 1200 మంది ఇంచార్జిలతో ప్రమాణ స్వీకారం జరగినది

## నాయుడుపేటలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం





**నాయుడుపేట, పెన్ పవర్, నవంబర్ 12** నాయుడుపేట పట్టణంలోని శ్రీకాళహస్తి బైపాస్ రోడ్ లో జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్,నాయుడుపేట ఏ ఎం సీ చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్ ఏర్పాటుచేసిన నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయాన్ని బుధవారం రాష్ట్ర హస్తకళ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు,వీర మహిళలు వారికి ఘన స్వాగతం పలికి,గజమాల వేసి సన్మానించారు. ఈ సందర్భంగా హస్తకళా అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ మాట్లాడుతూ నిబద్ధలతో పార్టీ ప్రతిష్ట కోసం కృషి చేసిన ఉయ్యాల ప్రవీణ్ సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయాన్ని అన్ని అంగులతో ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలియజేశారు. కార్యకర్తలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. అనంతరం జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ, జనసేన పార్టీ సీనియర్ నాయకులు అట్లూ కృష్ణారావు,నాయకులు గిండి సతీష్,బాలుశెట్టి, పలువురు జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు పాల్గొన్నారు.

## చదువులపై విద్యార్థులు ఏకాగ్రతను నిలుపు కోవాలి




**పలమనేరు,పెన్ పవర్,నవంబరు 12,** చదువులపై విద్యార్థులు ఏకాగ్రతను నిలుపు కోవాలని ఎస్వీసిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేసులు అన్నారు. బుధవారం కళాశాలలో ఆరోగ్య కరమైన సంబంధం మరియు స్వాభిమానం అనే కార్యక్రమాన్ని ఆయన ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ప్రసంగిస్తూ.. విద్యార్థులు స్వాభిమానం అంటే మనకున్న విలువలు మన ఆత్మ గౌరవాన్ని గుర్తించడం. మనపై మనకు విశ్వాసం ఉండడం,విద్యార్థులు దురలవాట్లకు లోను కాకుండా సన్మార్గంలో పయనించాలని సూచించారు. అట్లాగే తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి,గౌరవించడం నేర్చుకోవాలని సూచించారు. ఇతరేతర వ్యాపకాలపై దృష్టి సారించకుండా చదువుపట్ల పూర్తి ఏకాగ్రతను నిలుపుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు ఎల్లప్పుడూ నిత్యానూతనంగా ఆలోచించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నందీశ్వరయ్య, ఇ.క్యూ.ఏ.సి కోఆర్డినేటర్ డాక్టర్ బెనజీర్ ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ శశికళ,డాక్టర్ రుక్మిణి ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు ఆశించే స్థాయిలో కాకుండా వాటిని కల్పించే స్థాయికి ఎదగాలి

### డిఎస్పీ దేగల ప్రభాకర్ !



**పలమనేరు,పెన్ పవర్,నవంబరు 12,** విద్యార్థులు ఉద్యోగాలు ఆశించే స్థాయిలో కాకుండా వాటిని కల్పించే స్థాయికి ఎదగాలని,అలాగే మంచి అవకాశాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలని పలమనేరు డిఎస్పీ దేగల ప్రభాకర్ విద్యార్థులకు సూచించారు. బుధవారం మండలం లోని మదర్ థెరిసా కళాశాలలో ఎంబీఏ, ఎంసీఏ,ఎంటెక్ మరియు బీటెక్ విద్యార్థులకు జరిగిన ఫ్రెషర్స్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కళాశాల యాజమాన్యం కల్పించిన వివిధ అకడమిక్ సౌకర్యాలను విద్యార్థులు వినియోగించుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఇందులో మొదటి సంవత్సరం విద్యార్థులతో బాటు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు పాల్గొని స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో కళాశాల కరెస్పాన్డెంట్ రవీంద్ర బాబు,ఛైర్మన్ సునీల్,డైరెక్టర్ రాజేంద్రరెడ్డి,ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ రెడ్డి, హెచ్ఓడిలు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

# తెలుగుదేశంపార్టీలో కార్యకర్తే అధినేత

- కోవూరులో అట్టహాసంగా తెలుగుదేశం పార్టీ మండల, గ్రామ కమిటీల ప్రమాణ స్వీకారం
- ప్రతి గ్రామంలో టిడిపి పతాకం ఎగరాలి.
- భారతదేశంలో సామాజిక న్యాయం అమలు చేసిన ఏకైక పార్టీ టిడిపి.
- అంకితభావం కలిగిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ బలం.
- మహానేత ఎన్టీఆర్ గారి ఆశీర్వాదాలు, చంద్రబాబు లోని నాయకత్వ లక్షణాలు కలగలసిన యువ కిషోరం నారా లోకేష్.
- టిడిపి సిద్ధాంతాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళదాం.
- వారానికోరోజు పార్టీ కోసం కేటాయించండి, గ్రామ పరిధిలో సచివాలయ సిబ్బందితో కలిసి స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయండి.
- చంద్రబాబు నాయుడుకి ఓటరుకి మధ్య కార్యకర్తలే వారధులు.
- రాష్ట భవిష్యత్తు కోసం కష్టపడుతున్న చంద్రబాబు నాయుడు గారు మనకు నిత్య స్ఫూర్తి.
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి.



**నెల్లూరు పెన్ పవర్ నవంబర్ 12.** మహానేత స్వర్గీయ ఎన్టీఆర్ గారి ఆత్మీయ ఆశీర్వాదాలతో చంద్రబాబు గారి నాయకత్వంలో యువనేత మంత్రి లోకేష్ గారి ప్రేరణతో తెలుగుదేశం పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్లడంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు. కోవూరు నియోజకవర్గ కేంద్రంలోని రుక్మిణి కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ గ్రామ, మండల అధ్యక్షులు, యూనిట్, క్లస్టర్, బూత్ కమిటీల కన్వీనర్లు మరియు పార్టీ అనుబంధ విభాగాలలో పదవులు పొందిన నాయకులచే ఆమె ప్రమాణ స్వీకారం చేయించారు. పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మరియు స్థానిక నాయకులు కార్యకర్తలతో తెలుగుదేశం పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ప్రత్యేకంగా రూపొందించిన టిడిపి కేక్ కట్ చేశారు. అనంతరం స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. మా తల్లికి మల్లె పూల దండ గేయంతో ప్రారంభమైన కమిటీల ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో ముందుగా అన్న ఎన్టీఆర్ గారితో కలిసి 1983 నుంచి పార్టీకి సేవలందించిన సీనియర్ కార్యకర్తలు మరియు నాయకులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని పాత నాయకులు మరియు కొత్తగా పదవులు స్వీకరించిన మండల అధ్యక్షులను ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు ఘనంగా సన్మానించారు. కొత్తగా బాధ్యతలు స్వీకరిస్తున్న గ్రామ, మండల, మరియు అనుబంధ కమిటీలలో వివిధ పదవులు పొందిన నాయకులకే టిడిపి జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మ గౌరవమే లక్ష్యంగా సమాజ సేవ కోసం అన్న స్వర్గీయ ఎన్టీఆర్ గారు తెలుగుదేశం పార్టీకి పునాదులు వేశారనన్నారు. నాటి నుంచి నేటి వరకు అంకితభావం కలిగిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ బలమన్నారు. అధినేతకు ఓటరుకు మధ్య కార్యకర్తలే వారధులన్నారు. పదవులనేవి కార్యకర్తల సమర్ధతకు దక్కిన గుర్తింపని పేర్కొన్నారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయిలో తెలుగుదేశం పార్టీ కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజల కోసం పని చేసి భవిషత్తులో నాయకులుగా రాణించాలని ఆమె ఆకాంక్షించారు. మహానేత స్వర్గీయ ఎన్టీఆర్ గారి ఆత్మీయ ఆశీర్వాదాలతో చంద్రబాబు గారి నాయకత్వంలో యువనేత మంత్రి లోకేష్ గారి ప్రేరణతో తెలుగుదేశం పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేసి ముందుకు తీసుకెళ్లడంలో కొత్తగా బాధ్యతలు స్వీకరిస్తున్న నాయకులు కీలకమైన పాత్ర పోషించాలన్నారు. మన అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ఆదేశాలతో యువనేత లోకేష్ గారి సూచనలతో నేను కూడా ఇకపై వారానికి ఒకరోజు పబ్లిక్ గ్రీవెన్స్ నిర్వహిస్తానని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు వెల్లడించారు. పార్టీలో పదవులు స్వీకరించిన ప్రతి నాయకుడు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ మన పార్టీ సిద్ధాంతాలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆమె స్థానిక నాయకులకు దిశా నిర్దేశం చేశారు. వారానికోరోజు పార్టీ కోసం కేటాయించాలని, గ్రామ పరిధిలో సచివాలయ సిబ్బందితో కలిసి స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆమె కార్యకర్తలకు సూచించారు. గ్రామ స్థాయిలో పరిష్కారం కాని సమస్యలు ఏవైనా వుంటే నా దృష్టికి తీసుకొని రావాలని కోరారు. మనందరి మార్గదర్శి, విజన్ ఉన్న నాయకుడు, రాష్ట్ర భవిష్యత్తు కోసం కష్టపడుతున్న చంద్రబాబు నాయుడు గారిని మనం స్ఫూర్తిగా తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యకర్తే అధినేత అన్న యువ నాయకులు మంత్రి లోకేష్ బాబు గారి కార్యాచరణ మనందరికీ ప్రేరణ కావాలని సూచినారు. బూత్ కన్వీనర్ నుంచి ప్రతి యూనిట్, ప్రతి క్లస్టర్ ఇంచార్జి ప్రజలతో మమేకమై వారి సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కారం చూపడంలో చొరవ చూపాలని కోరారు. పార్టీ కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజల కోసం పని చేసి భవిషత్తులో నాయకులుగా రాణించాలని ఆమె స్థానిక నాయకులు మరియు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ పరిశీలకులు పుల్లారెడ్డి, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, పెన్నా డెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, జొన్నవాడ ఆలయ ఛైర్మెన్ తిరుమూరు సుధాకర్ రెడ్డి,బుచ్చిరెడ్డి పాళెం మున్సిపల్ ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ, సీనియర్ నాయకులు జివిఎన్ శేఖర్ రెడ్డి, ఇంతా మల్లారెడ్డి, ఎంపీపీ తుమ్మల పార్వతి, కోవూరు సర్పంచ్ యాకసిరి విజయ నియోజకవర్గ పరిధిలోని 5 మండలాలకు చెందిన కొత్త, పాత టిడిపి అధ్యక్షులు టిడిపి గ్రామ, అధ్యక్షులు, యూనిట్, క్లస్టర్, బూత్ కమిటీల కన్వీనర్లు మరియు పార్టీ అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు

# సర్వేపల్లిలో ఉవ్వెత్తున ఎగిసిన జన కెరటం. భారీ ర్యాలీ.






**వెంకటాచలం, (పెన్ పవర్) నవంబర్ 12,,:** సర్వేపల్లి నియోజకవర్గంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ, వెంకటాచలం మండల కేంద్రంలో వైయస్సార్సీపీ ప్రజా ఉద్యమం ర్యాలీని నిర్వహించి, వెంకటాచలం మండల తహశీల్దార్ కి వినతిపత్రం అందజేసిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజిత, మాజీ మంత్రి మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా కాకాణి గోవర్ధన్ రెడ్డి. కనివిని ఎరుగని రీతిలో వేలాదిగా తరలివచ్చిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు. ర్యాలీలో ఆద్యంతం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ, హోరెత్తిన నినాదాలు. అనంతరం
కాకాణి పూజితమాట్లాడుతూ.......
మా నాయకుడు వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో, కాకాణి గోవర్ధన్ రెడ్డి నాయకత్వంలో వెంకటాచలం మండల కేంద్రంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ, ప్రజా ఉద్యమం ప్రజలతో కలిసి ర్యాలీని నిర్వహించి, నిరసనను తెలియజేస్తున్నాం. కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయానికి కూటమి ప్రభుత్వంపై ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని, స్పష్టమైన వ్యతిరేకతను కనబరుస్తున్నారు.
పార్టీలకతీతంగా అన్ని వర్గాల ప్రజలు ప్రైవేటీకరణపై తమ నిరసనలను తెలియజేస్తున్నా, చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేయడం దౌర్భాగ్యం.- చంద్రబాబు అనవసర కార్యక్రమాలు చేసేందుకు ఉన్న నిధులు, ప్రజలకు ఉపయోగపడే మెడికల్ కళాశాలలను పూర్తి చేయడానికి ఎందుకు లేవో సమాధానం చెప్పాలి. జగన్మోహన్ రెడ్డి మెడికల్ కళాశాలలకు అవసరమైన భూమిని, నిధులను సమకూర్చి పెట్టినా, చంద్రబాబు ప్రభుత్వం పూర్తి చేయలేక సాకులు చెబుతుంది.
జగన్మోహన్ రెడ్డి చేసిన మంచి ప్రజలకు ఉపయోగపడి, జగన్మోహన్ రెడ్డి కి ఎక్కడ మంచి పేరు వస్తుందోనని చంద్రబాబు ప్రభుత్వం మెడికల్ కళాశాలలను నిర్వీర్యం చేస్తుంది. మెడికల్ కౌన్సిల్ అనుమతి కలిగిన పులివెందుల మెడికల్ కళాశాలను చంద్రబాబు ప్రభుత్వం కక్షపూరితంగా మూసి వేసే ప్రయత్నం చేస్తుంది. చంద్రబాబు ఎన్నికల్లో మభ్యపెట్టినట్లు, మెడికల్ కళాశాలల విషయంలో కూడా, మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలకు అర్థమైపోయింది. చంద్రబాబు ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనుకకు తీసుకునేంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుంది.
మాజీ మంత్రి కాకాణి మాట్లాడుతూ.......వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు, మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ, రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో ప్రజా ఉద్యమం ర్యాలీలనునిర్వహిస్తున్నాం. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి తెచ్చిన 17 మెడికల్ కళాశాలలో 10 మెడికల్ కళాశాలలను చంద్రబాబు ప్రైవేట్ పరం చేయడం దుర్మార్గం. జగన్మోహన్ రెడ్డి తెచ్చిన 17 మెడికల్ కళాశాలలలో 7 మెడికల్ కళాశాలలో నిర్మాణాలు పూర్తి చేసుకొని 10 మెడికల్ కళాశాలలు వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయి. దేశంలోని ప్రతి రాష్ట్రం తమ రాష్ట్రంలో మెడికల్ కళాశాలలు నెలకొల్పాలని కోరుకుంటున్నాయి. మన రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి కష్టపడి తెచ్చిన మెడికల్ కళాశాలలను చంద్రబాబు ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడుతూ, వైద్య విద్య అభ్యసించాలన్న పేద కుటుంబాల పిల్లల ఆశలపై నీళ్లు చల్లుతున్నాడు. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి తెచ్చిన 17 మెడికల్ కళాశాలలు ఒక చారిత్రాత్మక కార్యక్రమం. మెడికల్ కళాశాలల ఏర్పాటు వలన ద్వారా పేద కుటుంబాలకు వైద్య విద్యతో పాటు, కళాశాలల అనుసంధానంగా ఏర్పాటయ్యే, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల ద్వారా పేదలకు ఉచితంగా వైద్యం అందే పరిస్థితి ఏర్పడుతుంది. 50 మంది పేద విద్యార్థులు పులివెందుల మెడికల్ కళాశాలలో మెడికల్ కౌన్సిల్ ద్వారా అడ్మిషన్లు పొందే అవకాశం కలిగితే, మెడికల్ సీట్లు వద్దన్న చరిత్రహీనుడు చంద్రబాబు. జగన్మోహన్ రెడ్డి కి ప్రజల్లో ఎక్కడ మంచి పేరు వస్తుందోనని, చంద్రబాబు మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తున్నాడు. ప్రజల సొమ్ము అయిన మెడికల్ కళాశాలలు, వేల కోట్ల విలువైన భూములను ఎకరా వంద రూపాయల చొప్పున ప్రైవేట్ వ్యక్తులకు చంద్రబాబు కట్టబెడుతున్నాడు. చంద్రబాబు తన సొంత ప్రయోజనాల కోసం, రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నాడు. సర్వేపల్లి నియోజకవర్గంలో నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి అనుకున్న దానికంటే ఎక్కువగా ప్రజల నుండి ఆదరణ లభించింది. ప్రజల నుండి సేకరించిన సంతకాలను జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో గవర్నర్ కి అందించి చంద్రబాబు ప్రజా వ్యతిరేక నిర్ణయాన్ని అడ్డుకోవాలని కోరుతాం. చంద్రబాబు ప్రభుత్వం పై కూటమిపాలనపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. ప్రజలకు జగన్మోహన్ రెడ్డి పై ఉన్న ప్రేమ అభిమానాలు చెక్కుచెదరలేదు.
మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ, నియోజకవర్గాలతో పాటు జిల్లా స్థాయిలో కూడా ర్యాలీలు నిర్వహిస్తాం. ప్రజలు స్వచ్ఛందంగా తెలుపుతున్న నిరసనలను, కూటమి ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి, నిబంధనలతో కట్టడి చేసే ప్రయత్నం చేస్తుంది. చంద్రబాబు ప్రభుత్వం ప్రజల ఉద్యమాలను అణగదొక్కాలనే ప్రయత్నం చేస్తుంది. నియంత పాలనను సాగిస్తున్న చంద్రబాబుకు ప్రజలే బుద్ధి చెబుతారు. చంద్రబాబు ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనుకకు తీసుకునేంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా ప్రజల అవసరాల కోసం, ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం, జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు అండగా నిలుస్తుంది.
స్వచ్ఛందంగా భారీగా తరలివచ్చి, ప్రజా ఉద్యమ ర్యాలీని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు

# బార్ అసోసియేషన్ తీర్మానాన్ని వక్రీకరించారు!

### బార్ అసోసియేషన్ కార్యవర్గం స్పష్టం



**పలమనేరు,పెన్ పవర్,నవంబరు 12,** పలమనేరు బార్ అసోసియేషన్ లో మంగళవారం జరిగిన అంతర్గత విషయాలను మరియు తీర్మానాలను కొందరు వాస్తవాలను వక్రీకరించి మీడియా మిత్రులకు అందజేశారని,అందులో వాస్తవం సుదూరంగా ఉందని పలమనేరు బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు ఖండిస్తూ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వాస్తవంగా మంగళవారం బార్ అసోసియేషన్ సభ్యులు సమావేశమై తిరుపతి బార్ అసోసియేషన్ సభ్యుడు ఏ.రాజశేఖర్ పై పుత్తూరు కోర్టు ఆవరణలో జరిగిన హత్యాయత్నంపై చర్చించి తీవ్రంగా ఖండించడం జరిగింది. సదరు సంఘటనపై ఖండిస్తూ తీర్మానించిన అనంతరం ఒక బార్ సభ్యుడు ఒక కోర్టు కానిస్టేబుల్ వ్యవహారంపై చర్చించాలని కోరారు. సదరు విషయంపై చర్చించి కోర్టు కానిస్టేబుల్ విషయంపై స్థానిక డిఎస్పికి ఒక తీర్మానం ద్వారా అందజేయాలని నిర్ణయించాము. ఆ ప్రకారం సభ్యుల ఏకాభిప్రాయంతో ఒక తీర్మానాన్ని ఆమోదించాము. సదరు బార్ అసోసియేషన్ తీర్మానంను బుధవారం అనగా బుధవారం డిఎస్పికి అందించి సమస్యపై ఆయనతో చర్చించాలని తీర్మానించాం. అయితే కొందరు పై విషయాలను వక్రీకరించి ప్రింట్ మరియు సోషల్ మీడియా మిత్రులకు అందజేయడం,ఆ వార్తలు వైరల్ అవ్వడంతో బార్ అసోసియేషన్ సభ్యులు తీవ్రంగా మనస్థాపం చెంది సదరు వక్రీకరణ విషయాన్ని ఖండిస్తున్నాం. ఒక రిద్దరు న్యాయవాదులు కోర్టు కానిస్టేబుల్స్ మధ్య జరిగిన వ్యవహారాలను మొత్తం బార్ అసోసియేషన్ సభ్యులకు మరియు పోలీసు వ్యవస్థకు మధ్య దూరాన్ని పెంచడానికి కొందరు ప్రయత్నించారని స్పష్టం అవుతో%శీ%ది. ఇందులో కార్యవర్గ సభ్యుల ప్రమేయం కానీ అందరు న్యాయవాదుల ప్రమేయం కానీ లేదని స్పష్టం చేస్తున్నాము. ఈ మేరకు బుధవారం డిఎస్పీ దేగల ప్రభాకర్ ను కలిసి బార్ అసోసియేషన్ లో తీర్మానం చేసిన కాపీలను అందజేసి వాస్తవాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్. భాస్కర్,కార్యదర్శి బర్కత్ బి.ఉపాధ్యక్షులు షేక్ షరీఫ్,వి. చంద్రశేఖర్,సహా కార్యదర్శి జి.ఆర్.రవి, స్పోర్ట్స్ కార్యదర్శి రంజిత్ షా, న్యాయవాదులు కె. జగదీష్ కుమార్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడారంగంలో విజయం సాధించిన పెళ్లకూరు మండల విద్యార్థులు...

### క్రీడాకారులను అభినందించిన ఉపాధ్యాయులు....



**పెళ్లకూరు, పెన్ పవర్, నవంబర్ 12:** 69వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో విజయవాడలోని జడ్పీహెచ్ఎస్ నున్న పాఠశాలలో నవంబర్ 4,5, 6 తేదీల్లో జరిగిన రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో తిరుపతి జిల్లా పెళ్ళకూరు మండలంలోని రోసనూరు రాజుపాలెంలోని పదవ తరగతి చదువుతున్న కాగితాల. ముత్యాలయ్య అండర్ -17 ఫ్రీ స్టైల్ విభాగంలో బంగారు పతకం మరియు కాకినాడలో జరిగిన జూడో పోటీలలో కూడా బంగారు పథకాలు సాధించాడు. అంతేకాకుండా 9వ తరగతి చదువుతున్న పసల .నిరోషా అండర్ -14 ఫ్రీ స్టైల్ విభాగంలో వెండి పతకం సాధించింది. అదేవిధంగా కాకినాడలో అండర్- 17 విభాగంలో జరిగిన జూడో ఛాంపియన్షిప్ మేర్లపాక. చరణ్ వెండి పతకం సాధించాడు. ఈ విషయాన్ని సదరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. శ్రీనివాసులు, రెజ్లింగ్ కోచ్ బి. ఉదయ్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కృపా, రవి, వెంకటరాయలు, ఎస్కే జ్ఞాని భాష, ప్రసాద్, పీఈటి చంద్రయ్య, మరియు సుధాకర్ లు క్రీడారంగంలో గెలుపొందిన విద్యార్థులను అభినందించారు.

# జొన్నవాడ దేవస్థానం చైర్మన్ శ్రీ తిరుమూరు అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు



**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ నవంబర్ 12.** పోతిరెడ్డి పాలెం గ్రామంలోని అనేక సమస్యలను కోవూరు నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రం అందించిన పోతిరెడ్డి పాలెం ఎంపీటీసీ సభ్యులు యద్దలపూడి నాగరాజు

# ఎర్రగుంట గ్రామంలో 5 రోజుకు చేరుకున్న ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం






**వెంకటాచలం, (పెన్ పవర్) నవంబర్ 12:** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం యూనిట్ -4 ఆధ్వర్యంలో ఎర్రగుంట గ్రామంలో ప్రత్యేక శిబిరం 5వ రోజు పూర్తి చేసుకుంది. 5వ రోజు ప్రత్యేక శిబిరంలో భాగంగా ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు ఉదయం ఎర్రగుంట గ్రామంలో మూడు బృందాలుగా విడిపోయి ప్రతి వీధిలో సంచరించి ప్లాస్టిక్ వ్యర్థాలను,ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించారు అలాగే ప్లాస్టిక్ వ్యర్థాల వచ్చే అనర్థాలపై ఇంటింటికి వెళ్లి అవగాహన పెంపొందించారు. మధ్యాహ్న కార్యక్రమంలో భాగంగా సర్వేపల్లి నియోజకవర్గం లోని రైజ్ స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో మహిళలకు పెద్దలకు బాల్యవివాహాల పైన అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైజ్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు శ్రీమతి దివ్య బాల్యవివాహాలు జరపడం వల్ల వచ్చేటువంటి ఇబ్బందులను మరియు బాల్య వివాహ నిషేధిత చట్టం ఏం చెప్తుంది బాల్యవివాహాలను ప్రోత్సహించిన వారికి , బాల్య వివాహాలను జరిపిన వారికి చట్టం ద్వారా ఎలాంటి శిక్షలు ఉంటాయనేటువంటి విషయాలను క్షుణ్ణంగా తెలియజేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రత్యేక శిబిరం సమన్వయకర్త డాక్టర్ బి. వెంకటసుబ్బారెడ్డి మరియు కెమిస్ట్రీ విభాగం, ఎం.బీ.ఏ టూరిజం విభాగం ,సోషల్ వర్క్ విభాగం కు సంబంధించిన ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు .

# లక్ష కోట్ల విలువైన మెడికల్ కళాశాలలను బినామీలకు కట్టబెట్టే ప్రయత్నం చంద్రబాబు చేస్తున్నారు!

### మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ ధ్వజం




**పలమనేరు,పెన్ పవర్,నవంబరు 12,** లక్ష కోట్ల విలువైన మెడికల్ కళాశాలలను బినామీలకు కట్టబెట్టే ప్రయత్నం చంద్రబాబు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ ధ్వజమెత్తారు.బుధవారం రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైయస్సార్ సీపీ చేపట్టిన ప్రజాఉద్యమంలో భాగంగా పట్టణంలోని సిల్క్ ఫార్మ్ వద్ద నుండి ర్యాలీ నిర్వహించి రెవెన్యూ డివిజనల్ అధికారికి వైసీపీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఆయన వినతిపత్రం అందించారు.దఅనంతరం ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలో 1923 నుంచి 2019లో వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేనాటికి కేవలం 11 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మాత్రమే ఉన్నాయి.2019 నాటికి చంద్రబాబు నాయుడు మూడు సార్లు అనగా 14 సంవత్సరాలు సీఎంగా పాలించారు.ఆయన హయాంలో ఒక్కటంటే ఒక్క ప్రభుత్వ మెడికల్ కాలేజీ కూడా కట్టలేదు. కనీసం కొత్తగా ఏర్పాటు చేయాలనే ఆలోచన కూడా చేయలేదు.2019 ఎన్నికల మేనిఫెస్టోలో జిల్లాకు ఒక మెడికల్ కాలేజీని ఏర్పాటు చేస్తామని వైఎస్ జగన్ హామీ ఇచ్చారు. అందులో భాగంగానే ప్రజలకు చేరువలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించడంతో పాటు విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా 17 కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.ఒక్కో కాలేజీకి కనీసం 50ఎకరాల స్థలం ఉండేలా భూమిని కేటాయించారు.అలాగే

ఒక్కో మెడికల్ కాలేజీ నిర్మాణానికి రూ.500 కోట్లకుపైగా కేటాయించి అన్ని రకాల సదుపాయాలు ఉండేలా క్యాంపస్‌ల అభివృద్ధి పనులు ప్రారంభించారు. కోవిడ్ రెండేళ్లపాటు రాష్ట్రాన్ని పీడించినా, ఎన్ని ఇబ్బందులున్నా ఎక్కడా వెనక్కి తగ్గకుండా మెడికల్ కాలేజీలను పూర్తి చేయాలనే ధృఢ సంకల్పంతో అడుగులు ముందుకు వేశారు. విజయనగరం, రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల మెడికల్ కాలేజీలను 2023%-%24లోనే ప్రారంభించి తరగతులు కూడా మొదలుపెట్టారు. ఎన్నికల నాటికి పాడేరు, పులివెందుల కాలేజీలు కూడా సిద్ధమయ్యాయి. ఎన్నికల తర్వాత పాడేరులో అడ్మిషన్లు ముగిసి తరగతులు కూడా ప్రారంభమయ్యాయి. గత ఏడాది అధికారంలోకి వచ్చిన చంద్రబాబు కొత్త మెడికల్ కాలేజీలను తన అనుయాయులకు కట్టబెట్టాలని నిర్ణయించారు. పులివెందుల మెడికల్ కాలేజీలో 50 ఎంబీబీఎస్ సీట్లతో తరగతులు ప్రారంభించడానికి నేషనల్ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ) గతేడాది అనుమతులు ఇచ్చింది.కానీ.. ఆ సీట్లు మాకు వద్దంటూ ఎన్ఎంసీకి సీఎం చంద్రబాబు లేఖ రాశారు.సీఎం చంద్రబాబు కక్ష సాధింపు చర్యలకు ఇది పరాకాష్ట. కొత్త మెడికల్ కాలేజీల నిర్మాణానికి అవసరమైన నిధులను అప్పట్లోనే వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం సమీకరించింది.ఆ నిధులను సద్వినియోగం చేసుకుని.. వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం రూపొందించిన ప్రణాళిక ప్రకారం చంద్రబాబు సర్కారు చర్యలు చేపట్టి ఉంటే..2024%-%25 విద్యాసంవత్సరంలో ఆదోని,మదనపల్లి, మార్కాపురం మెడికల్ కాలేజీలు అందుబాటులోకి వచ్చేవి.ఈ విద్యా సంవత్సరం అంటే 2025%-%26లో అమలాపురం,బాపట్ల, నర్సీపట్నం,పార్వతీపురం,పాలకొల్లు, పెనుకొండ కూడా ప్రారంభం అయ్యేవి.

చంద్రబాబు ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి 17 నెలల్లోనే రూ.2.36 లక్షల కోట్లు అప్పులు చేసింది.మిగిలిన కొత్త మెడికల్ కాలేజీలు పూర్తి చేయడానికి ఐదేళ్లలో రూ.5వేల కోట్లు వ్యయం చేస్తేచాలు,5వేల కోట్లను సైతం నాబార్డు,కేంద్ర ప్రాయోజిత పథకాలు, వివిధ రూపాల్లో సమీకరించేందుకు అప్పట్లోనే వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది.ఆ నిధులతో మిగిలిన ప్రభుత్వ కొత్త మెడికల్ కాలేజీలను పూర్తి చేయవచ్చు. అయితే కొత్త మెడికల్ కాలేజీలను పప్పు బెల్లాలకు బినామీలు, అస్మదీయులకు కట్టబెట్టేందుకు చంద్రబాబు సర్కారు పీపీపీ కుట్ర పన్నింది.

రూ.లక్ష కోట్ల విలువైన సంపద లాంటి కొత్త మెడికల్ కాలేజీలను బినామీలకు కట్టబెట్టేందుకు సీఎం చంద్రబాబు సిద్ధమవడంతో వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు,మాజీ సీఎం వైఎస్ జగన్ సమరభేరి మోగించారు.ఉద్యమ కార్యచరణ ప్రకటించారు ప్రభుత్వ కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ నియోజకవర్గంలో ఊరూరా రచ్చబండ నిర్వహించి కోటి మంది ప్రజలతో సంతకాలు సేకరించాలని,వాటిని గవర్నర్‌కు అందజేద్దామని పిలుపునిచ్చారు.కోటి సంతకాల సేకరణ మహోద్యమంగా మారింది.వైఎస్ జగన్ ప్రకటించిన ఉద్యమ కార్యాచరణలో భాగంగా నియోజకవర్గంలో నిరసన ర్యాలీలో విద్యార్థులు, తల్లితండ్రులు,మేధావులు పాల్గొన్నారని ఆయన అన్నారు.ఇందులో నియోజకవర్గ పరిశీలకులు కొండవీటి నాగభూషణం, పట్టణ వైసీపీ అధ్యక్షులు హేమంత్ కుమార్ రెడ్డి,చెంగారెడ్డి,మురళి కృష్ణ,బాలాజీ నాయుడు,గంగవరం అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,ప్రహ్లాద,పెద్దపంజాని అధ్యక్షులు బాగారెడ్డి, బైరెడ్డిపల్లె నాయకులు రెడ్డప్ప,కృష్ణమూర్తి, భానుమూర్తి, వి.కోట యువరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాణ స్వీకార మహోత్సవం





**నాయుడుపేట, పెన్ పవర్, నవంబర్ 12** నాయుడుపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో సూళ్లూరుపేట శాసనసభ్యురాలు నెలవల. విజయశ్రీ, అధ్యక్షతన బుధవారం మార్కెట్ కమిటీ ఏఎంసి చైర్మన్ ఉయ్యాల ప్రవీణ్, వైస్ చైర్మన్ గ కిలారి గోపి యాదవ్, 16 మంది డైరెక్టర్లతో వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో ప్రమాణ స్వీకార మహోత్సవం కార్యక్రమం నాయకుల, కార్యకర్తల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విజయ్ శ్రీ మాట్లాడచు కూటమి ప్రభుత్వంలో కష్టపడిన వారికి పదవులు దక్కుతాయి అనడానికి ఇది చాలా నిదర్శనం ,అదేవిధంగా నాకు అన్ని విధాల ఒక సోదరుడుగా నా విజయానికి ఎనలేని కృషి చేశాడని, ఇదే ఐక్యమత్యంతో టిడిపి బిజెపి జనసేన నాయకులు అందరూ కలిసి రాబోయే స్థానిక, అసెంబ్లీ ఎన్నికల్లో తిరిగి విజయం సాధించే దిశగా పనిచేయాలని ఆమె సూచించడం జరిగినది.ఈ కార్యక్రమాని కి ముఖ్య అతిథులుగా రాష్ట్ర హస్తకళ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, మాజీ ఎంపీ నెలవల. సుబ్రమణ్యం తదితరులు పాల్గొని నూతనంగా ఏఎంసీ చైర్మన్‌గా పదవి బాధ్యతలు స్వీకరించిన ఉయ్యాల ప్రవీణ్, కిలారి గోపి లను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా భవనాలు నిర్మాణం చేపడితే చర్యలు తప్పవు

### మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డి హెచ్చరిక



**పలమనేరు, పెన్ పవర్, నవంబరు 12,** పురపాలక సంఘ పరిధిలో నిభందనలకు విరుద్ధముగా భవన నిర్మాణాలు చేపట్టినట్లు తెలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని,అ లాగే నిర్మాణాలను సైతం కూల్చి వేయడం కూడా జరుగుతుందని మున్సిపల్ కమీషనర్ హెచ్చరించారు.బుధవారం పలమనేరు పట్టణ పరిధిలోని గడ్డూరు రోడ్, బొమ్మిదొడ్డి తదితర ప్రాంతాలలో జరుగుచున్న అనధికార కట్టడాలు మరియు లేఔట్లు టౌన్ ప్లానింగ్ సిబ్బందితో గుర్తించి వాటిని తొలగింపు చర్యలు చేపట్టారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ... పట్టణములో ఇటీవల కాలములో జరుగుతున్న అనధికార కట్టడాలపై దృష్టి సారించామని మరియు చట్టవిరుద్ధమైన నిర్మాణాలు చేపట్టినట్లు జరిగితే తగిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముందస్తుగా నిభందనలకు లోబడి అనుమతి తీసుకోవాలని కోరినారు.నిభందనలు పాటించని ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదన్నారు. పట్టణములో అనధికార నిర్మాణాలను గుర్తించి తొలగించే కార్యక్రమము కొనసాగిస్తామని మరియు రోజువారీ తనిఖీలు ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో టిపిఓ ఇందిర,టౌన్ ప్లానింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ లోకి పెట్టుబడులు వరదలా పోటెత్తాలి

## డా.యం.ఉమేష్ రావు,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి



**శ్రీకాళహస్తి , పెన్ పవర్ , నవంబర్ 12 :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు CII మరియు రాష్ట్ర ప్రభుత్వం కలిసి అందాల సాగర నగరం విశాఖపట్నంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భాగస్వామ్య సదస్సు విజయవంతమై రాష్ట్రంలోకి పెట్టుబడులు వరదలా పోటెత్తాలని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు అభిలషించారు.

విశాఖపట్నంలో ఈ నెల 14, 15 తేదీలలో CII మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిచబోయే భాగస్వామ్య సదస్సు విజయవంతం కావాలని కోరుతూ బుధవారం స్థానిక ఏడు గంగల ఆలయంలో అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు.

ఈనెల 14,15 తేదీల్లో విశాఖపట్నంలో నిర్వహిస్తున్న CII 30వ భాగస్వామ్య సదస్సు ద్వారా రూ.10లక్షల కోట్లు పెట్టుబడి రూపంలో సాధించాలని లక్ష్యంగా చేసుకొని చంద్రబాబు నాయుడు మరియు వారి మంత్రి మండలి పనిచేస్తున్నదని కొనియాడారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో 37 ప్లీనరీ సెషన్లు, కంట్రీ సెషన్ల నిర్వహణ, 410 ఒప్పందాల ద్వారా ఏపీకి రూ.10లక్షల కోట్లు పెట్టుబడిగా రావాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన పారిశ్రామిక పాలసీలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయని కొనియాడారు.సీఐఐ ఆధ్వర్యంలో 5వసారి 'భాగస్వామ్య సదస్సు' కు విశాఖ సిద్ధమవుతోందని, ఇందులో 200 మంది అగ్రశ్రేణి సంస్థల సీఈఓలు, ఇతర దేశాలకు చెందిన 102 మంది మంత్రులు, 13 మంది కేంద్ర మంత్రులు...మొత్తంగా 2,500 మంది ప్రతినిధులు ఈ సమ్మిట్‌లో పాల్గొననున్నారని తెలిపారు. అలాగే 112 సంస్థలకు సంబంధించిన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరగనుండటం శుభ సంకేతం అని హర్షం వ్యక్తం చేశారు.

ఏపీ నినాదం ఇప్పుడు 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' కాదని, 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అని మంత్రి లోకేష్ చేతల్లో చేసి చూపుతున్నారని, నెలరోజుల్లో అంతర్జాతీయ ఉక్కు దిగ్గజ సంస్థలైన ఆర్సెలర్ మిట్టల్, నిప్పాన్ స్టీల్ వారిచే సంయుక్తంగా రూ.1.4 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టించడం ద్వారా అది నిరూపణ అయ్యిందని పేర్కొన్నారు.%జ××% భాగస్వామ్య సదస్సు నుంచి ప్రజలను డైవర్ట్ చేసేందుకే జగన్ రెడ్డి 12న ధర్నాకు పిలుపునిచ్చాడని, జగన్ రెడ్డి ఏపీకి వచ్చే పెట్టుబడులను అడ్డుకోవడం ద్వారా రాష్ట్రంలో ఉన్న యువ శక్తికి ఉపాధి అవకాశాలు లేకుండా చేసి, రాష్ట్రాన్ని బానిసత్వం లోకి తీసుకెళ్ళే ప్రయత్నం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ చైర్మన్ డి.వి.నారాయణ,శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్,తిరుపతి పార్లమెంటు నాయకులు మురళీ నాయుడు, చంద్రబాబు,సులేమాన్,కృష్ణమూర్తి,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# శివయ్య సేవలో వైజాగ్ నార్త్ ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు





**శ్రీ కాళహస్తి , పెన్ పవర్ , నవంబర్ 12 :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేసిన వైజాగ్ నార్త్ ఎమ్మెల్యే శ్రీ విష్ణుకుమార్ రాజు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసిన ధర్మకర్తల మండలి అధ్యక్షులు కొట్టే సాయి ప్రసాద్ దర్శనం అనంతరం వేదపండితులు వేద మంత్రాలతో ప్రత్యేక ఆశీర్వచనాలు అందించగా, కొట్టే సాయి ప్రసాద్ స్వయంగా వాయు లింగేశ్వరుని తీర్థప్రసాదాలు, చిత్రపటం మరియు శేషవస్త్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఒకే రోజు పేదలకు 3 లక్షల ఇళ్ళ గృహ ప్రవేశాలు.. ఇదొక చరిత్ర





**శ్రీకాళహస్తి , పెన్ పవర్ ,నవంబర్ 12 :** శ్రీకాళహస్తి పట్టణం, సుఖబ్రాహ్మాశ్రమం వద్ద హేమంత్ కుమార్కు ప్రభుత్వం మంజూరు చేసిన ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి రాష్ట్రంలో ప్రతి పేదవాడికి సొంతిల్లు ఉండాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం. ఒకే రోజు పేదలకు 3 లక్షల ఇళ్ళ గృహ ప్రవేశాలు.. ఇదొక చరిత్ర. కూటమి పాలనలో పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు. పేదలకు సీఎం చంద్రబాబు నాయుడు మేలు చేస్తుంటే జగన్ ఓర్వలేకపోతున్నారు.

## శ్రీకాళహస్తి CMRF చెక్కు అందజేత...



**శ్రీకాళహస్తి,పెన్ పవర్, నవంబర్ 12 :** శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన ముని ప్రసాద్ ఓపెన్ హార్ట్ సర్జరీ చేసుకున్నారు. సీఎం సహాయ నిధి(%జవీ=ఖీ%) కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆయనకు రూ.1,80,630 మంజూరైంది. సంబంధిత చెక్కును ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఊరందూరులోని తన నివాసంలో బాధితుడికి అందజేశారు. కూటమి ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు సహాయం అందించడానికి ముందుంటుందన్నారు. బీజేపీ నాయకుడు అమర్నాథ్ పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తిలో వైసీపీ నాయకుల ర్యాలీ.





**శ్రీకాళహస్తి,పెన్ పవర్,నవంబర్ 12 :** మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ శ్రీకాళహస్తిలో వైసీపీ నాయకులు బుధవారం ర్యాలీ చేపట్టారు. ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయం నుంచి ఆర్డీవో ఆఫీస్ వరకు ర్యాలీ చేపట్టారు. కార్యాలయంలోని ఇన్చార్జ్ అధికారికి వినతిపత్రం అందజేశారు. డాక్టర్లు కావాలని కలలుకనే పేద విద్యార్థుల ఆశలకు చంద్రబాబు గండి కొట్టారని విమర్శించారు.

## గుడిమల్లం రోడ్డుకు రూ.2.30 కోట్ల మంజూరు



**శ్రీ కాళహస్తి,పెన్ పవర్,నవంబర్ 12 :** గుడిమల్లం శ్రీ పరశురామేశ్వర స్వామి దేవస్థానానికి వెళ్లే రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పాపానాయుడు పేట బైపాస్లో తారు రోడ్డు, గుడిమల్లంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి రూ.2.30 కోట్లు కేటాయించారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ఆలయ మాజీ ఛైర్మన్ బత్తల గిరినాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

# భద్రతా చర్యలలో భాగంగా గుంటూరు రైల్వే స్టేషన్ మరియు ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్లలో ఆకస్మిక తనిఖీలు..

**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 12.** మొన్న ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో సంభవించిన పేలుడు ఘటన దృష్ట్యా, జిల్లా పోలీస్ వ్యవస్థను అప్రమత్తం చేస్తూ, జిల్లా వ్యాప్తంగా భద్రతను మరింత కట్టుదిట్టం చేసి, ప్రజా రక్షణ కొరకు ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఆదేశించారు.గుంటూరు జిల్లా అదనపు ఎస్పీ (ఏఆర్) ఏ. హనుమంతు ఆధ్వర్యంలో, జిల్లా భద్రత విభాగం (డిస్ట్రిక్ట్ సెక్యూరిటీ వింగ్) ఆధ్వర్యంలో గుంటూరు రైల్వే స్టేషన్ మరియు ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్లలో విస్తృత తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీలను ప్రేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలు, ఇతర ప్రమాదకర పదార్థాల గుర్తింపు మరియు నిర్వీర్యం చేసే శిక్షణ పొందిన పోలీస్ సిబ్బంది, ప్రత్యేక జాగిల బృందాలతో కలిసి నిర్వహించారు.గుంటూరు రైల్వే స్టేషన్ లో అదనపు ఎస్పీ ఏ. హనుమంతు , కొత్తపేట సీఐ వీరయ్య చౌదరి , జిల్లా ఎం.టి. ఆర్.ఐ. శ్రీహరి రెడ్డి , ప్రభుత్వ రైల్వే పోలీస్ ఆర్.ఎస్.ఐ జ్యోతి. ఇతర అధికారులు, జిల్లా భద్రత విభాగం సిబ్బంది స్వయంగా పాల్గొన్నారు. ఈ తనిఖీలలో రైల్వే స్టేషన్ పరిసరాలు, తినుబండారాల దుకాణాలు, ఇతర స్టాళ్లు, ప్రయాణికుల సామాను, ఆటో స్టాండ్, బైక్ స్టాండ్ ప్రాంతాలను బీడీ (బాంబు డిటెక్షన్) టీమ్ మరియు పోలీస్ జాగిలాలతో పూర్తిగా పరిశీలించారు. ఏవైనా అనుమానిత పదార్థాలు, వస్తువులు లేదా అనుమానిత వ్యక్తులు ఉన్నారేమో అనే దృష్ట్యా క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు.ఇదే విధంగా, ఏపీ ఎస్ ఆర్ టి సి బస్టాండ్ లో జిల్లా వెల్ఫేర్ ఆర్.ఐ. సురేష్ ఆధ్వర్యంలో, జిల్లా భద్రత విభాగానికి చెందిన శిక్షణ పొందిన జాగిల బృందాలతో కలిసి పార్సిల్ బుకింగ్ కౌంటర్లు, ప్రయాణికుల లగేజీలు, స్టాళ్లు తదితర ప్రాంతాలను పరిశీలించారు. పార్సిల్ వివరాలు, రవాణా మార్గాలు మరియు రవాణా చేసే వ్యక్తులకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి భద్రతా పరమైన చర్యలు చేపట్టారు.అనుమానిత లేదా ప్రమాదకర వస్తువుల రవాణాను అరికట్టి, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు ముందస్తు చర్యగా ఈ తనిఖీలు నిర్వహించామని పోలీసులు తెలిపారు. ప్రజలు ఎక్కడైనా అనుమానిత వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే, వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని లేదా డయల్ 112 ద్వారా సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.




జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఈ తనిఖీలు నిరంతరంగా కొనసాగుతాయని, రైల్వే స్టేషన్ మరియు బస్టాండ్లలో ఇప్పటికే పటిష్ట నిఘా ఏర్పాటుచేసి, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణతో పాటు పోలీస్ సిబ్బంది గస్తీ కొనసాగిస్తున్నారని జిల్లా అదనపు ఎస్పీ (ఏఆర్) ఏ. హనుమంతు తెలిపారు.

# రాష్ట్రస్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపికైన బ్రహ్మానాయుడు స్కూల్ విద్యార్థులు




ఈనెల 8 వ తారీకున ఎస్ జి ఎఫ్ గేమ్స్ అండర్-14 మరియు అండర్-17 బాల బాలికలకు ఉమ్మడి జిల్లా స్థాయి ఖో-ఖో ఎంపికలు లయోలా హై స్కూల్, వినుకొండ నందు జరిగినవని, అండర్-17 బాలుర విభాగంలో ఎ.శ్రీను 10 వ తరగతి, వై.అరుణ్ 8వ తరగతి. బాలికల విభాగంలో వై.హర్షిత 9వ తరగతి.

అండర్-14 విభాగంలో డి.అఖిల్ 9వ తరగతి, కె.దత్తు 8వ తరగతి, బి.జాన్ జీవన్ 9వ తరగతి ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.శివ శేషిరెడ్డి తెలిపారు.

అండర్-17 విభాగం వారు ఈనెల 22 నుండి 24 వ తేదీ వరకు డి యస్ ఏ కాకినాడ, నందు రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలలో, అండఅండర్-14 విభాగం వారు ఈనెల 21 నుండి 23 తేదీ వరకు జడ్పీహెచ్ఎస్ లంకల పాలెం, అనకాపల్లి జిల్లా నందు రాష్ట్ర స్థాయి ఖో-ఖో పోటీలలో ఉమ్మడి గుంటూరు జిల్లా తరపున పాల్గొంటారని పాఠశాల పిడి స్వర్ణ రాజు తెలిపారు.

మన పాఠశాల నుంచి రాష్ట్రస్థాయికి 6రు విద్యార్థులు ఎంపికైనందుకు సంతోషంగా ఉందని పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ బాల నాయక్ అభినందించారు. ఎంపిక కాబడిన ఆరుగురు విద్యార్థులను మరియు పాఠశాల పీడీ లైన బి.ఐ.స్వర్ణ రాజు, డి.అమల మరియు యన్.సుష్మిత లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసి చైర్మన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు బోధ నేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

## శ్రీకాళహస్తిలో 2 బస్సులపై కేసు నమోదు



**శ్రీకాళహస్తి,పెన్ పవర్,నవంబర్ 12 :** శ్రీకాళహస్తిలో ప్రైవేట్ పాఠశాలల బస్సులను ఆర్టీవో దామోదర్ నాయుడు, వన్ టౌన్ సీఐ ప్రకాష్ రావు బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్సుల్లో అత్యవసర ద్వారం, మంటలను ఆర్పే పరికరాలు, డ్రైవర్కు లైసెన్స్ ఉందా? లేదా? అని ఆరా తీశారు. విద్యార్థులను పరిమితికి మించి తీసుకెళ్లే విషయంపైనా తనిఖీలు చేశారు. నిబంధనలు అతిక్రమించిన రెండు బస్సులపై కేసు నమోదు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

## సిఎస్ఆర్. సమ్మిట్లో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

- నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరిన ఎమ్మెల్యే
- త్వరలో సిఎస్ఆర్ ప్రతినిధులు నరసరావుపేటలో పర్యటన






**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 12 :** దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) సమ్మిట్ - 2వ ఎడిషన్ హైదరాబాదులోని శిల్పకళా వేదికలో బుధవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ కార్పొరేట్ వ్యాపారవేత్తలు సమాజ సేవను తప్పనిసరిగా చేపట్టాలని, పర్యావరణ పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమం, పారదర్శకతా మరియు సిఎస్ఆర్ నిధుల పంపిణీలో ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ అనేది కేవలం ఒక చట్టం మాత్రమే కాదు, సమాజంలోని ప్రతి వ్యాపారవేత్త యొక్క నైతిక బాధ్యత అని చెప్పారు. కార్పొరేట్ వ్యాపారవేత్తలు సమాజ సేవ తప్పనిసరిగా చేయాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం నిధులు కేటాయించాలి, ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోని, పారదర్శకతతో వ్యాపారం చేయాలన్నారు. వారు చేసే వ్యాపారంలో రెండు శాతం నిధులను సిఎస్ఆర్ రూపంలో ప్రజలకు పంచాలన్నారు. ఇది మాత్రమే కాకుండా, సమాజ భవిష్యత్తును రక్షించడానికి కీలకం అని అన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ ఎమ్మెల్యే మాట్లాడారు. మా నియోజకవర్గంలో రోడ్లు, విద్య, ఆరోగ్యం, సాగునీటి సరఫరా, మహిళా సాధికారత వంటి అనేక అభివృద్ధి పనులు చేయవలసి ఉంది. ఈ పనులకు సిఎస్ఆర్ నిధులు ఎంతో ఉపయోగపడతాయి. కార్పొరేట్ సంస్థలు, ఎన్జీవోస్ మధ్య మరింత సహకారం ఏర్పడితే, గ్రామీణ ప్రాంతాల్లో గొప్ప మార్పు తీసుకొస్తుంది అని చెప్పారు. ముఖ్యంగా సిఎస్ఆర్ ప్రతినిధులను నరసరావుపేట నియోజకవర్గంలో పర్యటించాలని కోరుకున్న ఎమ్మెల్యే, సిఎస్ఆర్ ప్రతినిధులు మా ప్రాంతానికి వచ్చి, స్థానిక అవసరాలను అర్థం చేసుకుని, జాయింట్ ప్రాజెక్టులు ప్రారంభించాలని కోరారు. ఇది సమాజ ఇంపాక్ట్ను రెట్టింపు చేస్తుంది అని సూచించారు.

సౌత్ ఇండియా లార్జెస్ట్ సిఎస్ఆర్ సమ్మిట్లో 1,500 మందికి పైగా కార్పొరేట్ లీడర్లు, సిఎస్ఆర్ ప్రొఫెషనల్స్, పాలసీ మేకర్లు, ఎన్జీవోస్ పాల్గొన్నారు. ప్రతీక్ ఫౌండేషన్, ఈ సమ్మిట్ సస్టైనబుల్ డెవలప్మెంట్, సోషల్ ఇన్నోవేషన్, కోలాబరేటివ్ పార్ట్నర్షిప్స్ వంటి అంశాలపై చర్చించింది. ఈ ఈవెంట్ సిఎస్ఆర్ ని మరింత ఎఫెక్టివ్గా మార్చి, దక్షిణ భారతదేశంలో సోషల్ ఇంపాక్ట్ను పెంచడానికి దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఈ సమ్మిటికి హాజరైన ఎమ్మెల్యేలు, హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ వంటి ప్రముఖులతో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అనేక అంశాలను చర్చించారు.

## శ్రీకాళహస్తి టీడీపీ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం





**శ్రీకాళహస్తి,పెన్ పవర్,నవంబర్ 12 :** టీడీపీ శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని మండల, క్లస్టర్, బూత్, గ్రామ కమిటీల ప్రమాణ స్వీకారం బుధవారం జరిగింది. ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అధ్యక్షత వహించారు. నూతన కమిటీ సభ్యుల చేత ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీ బలోపేతం కోసం ప్రతిస్థాయిలో నాయకులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు.

## సేవే జన్మదినం - సేవా మార్గంలో ప్రేరణ పూనూరి కృష్ణకుమారి




**నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి నవంబర్ 12 :** నరసరావుపేట పట్టణంలో వృద్ధాశ్రమానికి మరియు సేవా కార్యక్రమాలకు పేరుపొందిన రాఘవేంద్ర ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత పూనూరి కృష్ణకుమారి జన్మదిన వేడుకలు బుధవారం నాడు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ప్రోగ్రాం చైర్మన్ తాళ్లూరి సత్యనారాయణ, శ్రీ వాసవి మిత్ర మండలి అధ్యక్షుడు చేగు వెంకటేశ్వరరావు, మహిళ నాయకురాలు పిడతల రమాదేవి, కుమార్తె పల్లకి కృష్ణ సౌజన్య, కుమారుడు కృష్ణ చైతన్య రెడ్డి, కావ్య తదితరులు పాల్గొన్నారు.అలాగే తెలుగుదేశం టౌన్ మహిళా అధ్యక్షురాలు మస్తాన్ బీ, పూర్ణమ్మ, రజిని, శ్రీదేవి, దావులూరి జ్యోతి, అట్లూరి విజయ్, వంకాయలపాటి రవి తదితరులు పాల్గొని పూనూరి కృష్ణకుమారి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

## అసిస్ట్ సంస్థను సందర్శించిన జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 12:** చిలకలూరిపేట : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు బుధవారం చిలకలూరిపేటలోని అసిస్ట్ స్వచ్ఛంద సేవా సంస్థను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన సంస్థ చేపడుతున్న పలు అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను, ముఖ్యంగావృద్ధాశ్రమం నిర్వహణ తీరును సమీక్షించారు.అసిస్ట్ సంస్థ సామాజిక శ్రేయస్సు కోసం చేస్తున్న కృషిని మంత్రి ప్రశంసిస్తూ, వృద్ధులకు అందిస్తున్న సేవలు ఎనలేనివన్నరు. వృద్ధాశ్రమాన్ని ప్రత్యక్షంగా పరిశీలించిన నిమ్మల రామానాయుడు, వృద్ధుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యలపై సంతృప్తి వ్యక్తం చేశారు.సంస్థ సిబ్బందితో

కలిసి మంత్రి పలు అభివృద్ధి ప్రణాళికలపై చర్చించారు.

ఈ కార్యక్రమంలో అసిస్ట్ సంస్థ అధినేత డాక్టర్ జె. రంగారావు, అసోసియేట్ డైరెక్టర్లు జె. కృష్ణ హరీష్, ఎం. విష్ణుప్రియ, ఎమ్ఎస్ఆర్సి మూర్తి, డిప్యూటీ డైరెక్టర్లు పి. రవిబాబు, ఎం.వి. రామారావు తదితరులు పాల్గొన్నారు.








# చిలకలూరిపేటలో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ..




**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 12:** చిలకలూరిపేట: వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఘన నిరసన ర్యాలీ జరిగింది. చిలకలూరిపేట పట్టణంలోని అడ్డరోడ్ సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ఈ ర్యాలీ కొనసాగింది.మాజీ మంత్రి విడదల రజిని నేతృత్వంలో నిర్వహించిన ఈ ర్యాలీలో చిలకలూరిపేట నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రాంతాల నుంచి పార్టీ శ్రేణులు తరలివచ్చారు. రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ప్రవేటీకరించాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్సార్సీపీ రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టింది.ర్యాలీ ముగింపు వేడుకలో మాట్లాడుతూ మాజీ మంత్రి విడదల రజిని,సీఎం చంద్రబాబు నాయుడు తీసుకుంటున్న ప్రజా వ్యతిరేకనిర్ణయాలను వైఎస్సార్సీపీ తీవ్రంగాఖండిస్తోందని పేర్కొన్నారు. పేదలకు సంజీవనిలా ఉన్న ప్రభుత్వ వైద్య సేవలను ప్రవేటీకరించే ప్రయత్నం చేయడం ప్రజా వ్యతిరేక చర్యగా ఆయన అభివర్ణించారు.వైఎస్సార్సీపీ ప్రభుత్వం సమయంలో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసి వైద్య విద్యను సాధారణ ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని, అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ కళాశాలలను ప్రవేటీకరణ పేరుతో అమ్ముకునే ప్రయత్నంలో ఉందని రజిని విమర్శించారు.పేద ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించి వారిని కాపాడే బాధ్యత ప్రభుత్వాలదేనని ఆమె స్పష్టం చేశారు.

# 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 12:** చిలకలూరిపేట : ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు స్థానిక శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు గ్రంధాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు తేళ్ల సుబ్బారావు అన్నారు. మంగళవారం గ్రంధాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో వారోత్సవాల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తేళ్ల సుబ్బారావు మాట్లాడుతూ. ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు సభలు సమావేశాలు, విద్యార్థులకు పలురకాల పోటీలు ఉంటాయన్నారు. చివరి రోజు 20వ తేదీన ముగింపు కార్యక్రమం వుంటుందని, వారంరోజుల పాటు జరిగిన పోటీలలో విజేతలైన చిన్నారులకు బహుమతి ప్రదానం వుంటుందన్నారు. పాఠశాలల యాజమాన్యాలు తమ విద్యార్థులను పంపి పుస్తకాల పండుగను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ కార్యదర్శి డా.దార్ల బుజ్జిబాబు, సభ్యులు ధూళిపాళ్ల వెంకట్రావు, షేక్ సిద్ధాంతి కరిముల్లా, చుక్కా డా. విన్సెంట్ పాల్ , బి.అజయ్ బాబు తదితరులున్నారు.

# గుంటూరు రైలు పేట శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానము నూతన కమిటీ..



**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 12.** జై శ్రీ ఆంజనేయ!రైలు పేట శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థాన భక్తులకు శుభవార్త!స్వామివారి అనుగ్రహంతో, ఆలయ నిర్వహణ, అభివృద్ధి కార్యక్రమాల కోసం నూతన కమిటీ ఏర్పాటయింది. ఈ కమిటీ స్వామివారి సేవకోసం అంకితభావంతో పనిచేయబోతోంది.ఆలయ పూజా కార్యక్రమాలు, పండుగలు, సౌకర్యాలు మరింత భక్తిపూర్వకంగా నిర్వహించబడేలా చర్యలు ప్రారంభమవుతున్నాయి. భక్తులందరినీ మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాము ఎ
స్వామివారి దర్శనం చేసుకుని, కొత్త కమిటీకి ఆశీర్వాదాలు అందించండి.
రైలు పేట శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానముఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యార్థం మీ అందరి సహకారంకోరుకుంటున్నాము.జై శ్రీ ప్రసన్నాంజనేయ..

# తుపానుతో తీవ్రంగా నష్టపోయిన పత్తి రైతులకు న్యాయం చేయండి : ప్రత్తిపాటి

- **ప్రభుత్వాలు నిర్దేశించిన మద్ధతు ధర సక్రమంగా రైతులకు అందించండి : ప్రత్తిపాటి.**
- **రాష్ట్రంలో ఏ ఒక్కరైతుకూ నష్టం జరగకూడదన్న ముఖ్యమంత్రి ఆదేశాలను దృష్టిలో పెట్టుకొని సీసీఐ యంత్రాంగం పారదర్శకంగా కొనుగోళ్లు జరపాలిశా**
- **నల్లబర్లీ పొగాకు పూర్తిగా కొంటాం.. దేశంలో ఎన్నడూ లేనివిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పొగాకు కొనుగోళ్లు చేపట్టి, ఇప్పటివరకు రైతులకు రూ.270 కోట్లు చెల్లించారు : మంత్రి గొట్టిపాటి**
- **కలెక్టర్ కృతికా శుక్లా, మంత్రి గొట్టిపాటి రవికుమార్ తో కలిసి నాదెండ్ల మండలం గణపవరంలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మాజీమంత్రి ప్రత్తిపాటి**






**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 12:** చిలకలూరిపేట: ప్రతి పత్తి రైతుకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) న్యాయం చేయాలని, పల్నాడు జిల్లాలో ఈ ఏడాది రైతాంగం 2.53 లక్షల ఎకరాల్లో, నియోజకవర్గవ్యాప్తంగా 28వేల ఎకరాల్లో పత్తి సాగుచేశారని, ఆఖరి క్వింటావరకు వారి నుంచి కొనుగోలు చేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం నాదెండ్ల మండలం గణపవరంలోని మద్ది లక్ష్మయ్య కాటన్ కంపెనీ పక్కనున్న ధనలక్ష్మి కాటన్ ఎంటర్ ప్రైజెస్ లో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావులు, పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లాతో కలిసి ప్రారంభించి, రైతుల్ని ఉద్దేశించి మాట్లాడారు.

**ఒక్క రైతూ నష్టపోకూడదన్న ముఖ్యమంత్రి ఆదేశాలను దృష్టిలో పెట్టుకొని కొనుగోళ్లు జరపండి..**

అధికవర్షాలతో ఈ సంవత్సరం పత్తి దిగుబడి బాగా తగ్గిందని, వచ్చిన కొద్దిపాటి ఉత్పత్తిని రైతుల నుంచి సకాలంలో సేకరించి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు వారికి న్యాయంచేయాలని ప్రత్తిపాటి కోరారు. నిబంధనలు సడలించి అయినా రైతుకు మేలుచేసే దిశగా ఆలోచించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల కష్టానికి విలువిచ్చే నాయకుడని, ఆయన నాయకత్వంలో రాష్ట్రంలో ఒక్కరైతుకు కూడా నష్టం జరగకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని ప్రత్తిపాటి చెప్పారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ రైతుల సమస్యలు తెలిసిన నాయకుడని, ఆయన సూచనలు.. ఆదేశాల్ని యంత్రాంగం పరిగణనలోకి తీసుకోవాలన్నారు. మొంథా తుపాను వల్ల సంభవించిన పంటనష్టాన్ని ప్రభుత్వం ఇప్పటికే అంచనావేసి, కేంద్ర బృందానికి వాస్తవాలు తెలియచేసిందని ప్రత్తిపాటి తెలిపారు. ముఖ్యమంత్రి కూడా స్వయంగా రైతుల్ని ఆదుకోవాలని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ను కోరారన్నారు.

**అవకాశముంటే చిలకలూరిపేటకు మాత్రమే ఒక కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేయండి..**

సీసీఐ పర్చేజ్, మానిటరింగ్ అధికారులు కూడా ఎప్పటికప్పుడు కేంద్రాన్ని పర్యవేక్షిస్తూ, కష్టకాలంలో ఉన్న పత్తిరైతుల్ని ఆదుకోవాలని, క్వింటాలుకు రూ.8,110 కి తగ్గకుండా ధర చెల్లించాలని ప్రత్తిపాటి సూచించారు. చిలకలూరిపేట, నరసరావుపేటకు మాత్రమే ఒక సీసీఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని మంత్రి గొట్టిపాటి, కలెక్టర్ కృతికా శుక్లాకు విజ్ఞప్తిచేశామని, వీలైతే చిలకలూరిపేట నియోజకవర్గానికి మాత్రమే ప్రత్యేకంగా ఒక కేంద్రం ఉండేలా చూడాలని కూడా కోరినట్టు ప్రత్తిపాటి చెప్పారు. బయట మార్కెట్లతో పోలిస్తే ప్రభుత్వం కొంటున్న శనగ ధరల్లో వ్యత్యాసాన్ని పరిగణనలోకి తీసుకొని రైతులకు న్యాయం చేయాలని మంత్రి గొట్టిపాటిని కోరుతున్నామన్నారు.

**దేశంలో ఎక్కడాలేని విధంగా చంద్రబాబు రూ.270కోట్లతో పొగాకు కొనుగోళ్లు చేపట్టారు : మంత్రి గొట్టిపాటి**

గతేడాదితో పోలిస్తే పత్తి మద్ధతు ధర 6-7 శాతం పెంచడం జరిగిందని, ప్రకృతి విపత్తులతో నష్టపోయిన రైతులకు ఎంతచేసినా తక్కువేనని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అభిప్రాయపడ్డారు. బయట మార్కెట్లో పత్తి కొనుగోళ్లు ప్రారంభమయ్యాయని క్వింటాకు రూ. 4,500 - 5వేలవరకు ధర చెల్లిస్తున్నారని తెలిసినవెంటనే చిలకలూరిపేటలో పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ప్రత్తిపాటి పుల్లారావు కోరినట్టు మంత్రి తెలిపారు. రైతాంగం తడిచిన పత్తిని పూర్తిగా ఆరబెట్టాకే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, అప్పుడే వారు ధర విషయంలో గట్టిగా డిమాండ్ చేయడానికి అవకాశం ఉంటుందని గొట్టిపాటి సూచించారు. సీసీఐ సిబ్బంది నిబంధనల పేరుతో రైతులకు పిచ్చిపట్టించకుండా సరళతరంగా వ్యవహరించాలని మంత్రి సూచించారు. ఇప్పటికే పొగాకు కొనుగోళ్లు జరిపామని, ఇంకా ఎక్కడైనా మిగిలి ఉన్నా పూర్తిగా కొనేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమస్యను ఇప్పటికే మంత్రి అచ్చెన్నాయుడికి తెలియచేసినట్టు గొట్టిపాటి తెలిపారు. దేశచరిత్రలో ఏ ప్రభుత్వం కూడా పొగాకు కొనుగోళ్లు జరపలేదని, కేవలం చంద్రబాబు గారి చొరవవల్లే ప్రభుత్వం రూ.270 కోట్లు ఖర్చుపెట్టి పొగాకు కొనుగోళ్లు చేపట్టిందన్నారు. అలానే కోకో, మామిడి, శనగ, ఇతర అపరాల కొనుగోళ్లపై కూడా కూటమిప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. మొక్కజొన్న బయట మార్కెట్లో రూ.1500ల వరకు కొంటున్నారని, ప్రభుత్వం నిర్ణయించిన మద్ధతు ధర రూ.2,400 వరకు ఉందని గొట్టిపాటి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధులత, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, నెల్లూరి రంజిత్, మార్కెట్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, పెంట్యేల శేషయ్య, గంగా శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, డిఏవో జగ్గారావు, సిసిఐ డైరెక్టర్, అధికారులు రమేష్, టీడీపీ ముఖ్య నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారి వెంబడి అనధికారికంగా పార్కింగ్ నిషేధము..కమిషనర్ పులి శ్రీనివాసులు..



పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 12.
గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని ట్రావెలర్స్ బంగ్లా నుండి నగరంపాలెం 3 బొమ్మల సెంటర్ వరకు ప్రధాన రహదారి వెంబడి అనధికారికంగా పార్కింగ్ నిషేధమని, పార్కింగ్ చేసిన వాహనాలను 24 గంటల్లోగా (గురువారం) స్వచ్ఛందంగా తొలగించుకోవాలని, లేకుంటే ట్రాఫిక్ పోలీసులు, జిఎంసి పట్టణ ప్రణాళిక సిబ్బంది సమన్వయంతో వాటిని జెసిబిలతో తొలగిస్తారని కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. బుధవారం కమిషనర్ నగరంపాలెం మెయిన్ రోడ్ లో పార్క్ చేసిన ట్రావెల్స్ బస్ లను తొలగింపుని నేరుగా పర్యవేక్షించారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శంకర్ విలాస్ వంతెనల పనుల దృష్ట్యా నగరంలో ట్రాఫిక్ సమస్య తలెత్తుందని, ప్రధాన రహదారులపై వాహనాలు రోజులతరబడి పార్కింగ్ చేసి సమస్య మరింత జటిలం అవ్వడానికి కారణమవుతున్నారన్నారు. ఇప్పటికే పలుమార్లు టిబి బంగ్లా నుండి నగరంపాలెం 3 బొమ్మల వరకు ఇరువైపులా అనధికారికంగా పార్కింగ్ చేసిన వాహనాలను తొలగించాలని తెలియచేసినా స్పందించడంలేదని, గురువారానికి తొలగించకుంటే సదరు వాహనాలను ట్రాఫిక్ పోలీసులు, జిఎంసి పట్టణ ప్రణాళిక సిబ్బంది జెసిబిల ద్వారా తొలగిస్తారని, అందుకు పూర్తి భాధ్యత సంబందిత వాహన యజమానులే వహించాల్సి ఉంటుందని తెలిపారు. ట్రాఫిక్ పోలీసులు, జిఎంసి పట్టణ ప్రణాళిక అధికారులు సమన్వయంతో ప్రధాన రోడ్లపై ఆక్రమణలు లేకుండా చూడాలని ఆదేశించారు.
పర్యటనలో సిటి ప్లానర్ రాంబాబు, డిప్యూటీ సిటి ప్లానర్ సూరజ్, ట్రాఫిక్ సిఐ సింగయ్య, డిఈఈ కళ్యాణరావు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలోని గోమాంసం దొరికిన యజమాని సుబ్రహ్మణ్యం గుప్తా నా అనుచరుడు కాదు.. నా స్నేహితుడు...



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల నవంబర్ 12:** అతనితో పాటు కలిసి నేను షటిల్ ఆట ఆడుతూ ఉంటా.విశాఖలో అతనికి చెందిన కోల్డ్ స్టోరేజ్ లీజుకు ఇచ్చాడు. వారు గో మాంసం నిల్వ చేస్తారని ఆయనకి తెలీదు. అటువంటి వ్యాపారాలకు ఎవరూ ఇవ్వరు. గో మాంసం నిల్వ చేశారని తెలిసిన తర్వాత మాంసం కాల్చి వేయమన్నాడు. గో మాంసం నిల్వ చేసిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నాకు ఆ వ్యాపారంలో భాగస్వామ్యం ఉందని ప్రచారం చేస్తున్నారు. నా వ్యాపారాలు నాకు ఉన్నాయి..అవి చూసుకుంటే చాలు. ఇంకొకరి వ్యాపారాల్లోకి వెళ్ళను.నేను ఏ వ్యాపారం చేసిన నీతిగా నిజాయితీగా ధర్మంగా చేస్తా.. తప్పు ఎప్పుడూ చేయను.వేగేశన నరేంద్ర వర్మ బాపట్ల ఎమ్మెల్యే

# పేదల సొంతింటి కల సాకారం... ముఖ్యమంత్రి చంద్రబాబు జీవితాశయం : ప్రత్తిపాటి

- **పట్టణంలోని 207 పేద కుటుంబాలకు గృహ మంజూరు పత్రాలు అందించడం ఎంతో సంతోషాన్నిచ్చింది. : ప్రత్తిపాటి.**
- **జనవరి నాటికి నియోజకవర్గంలో 1148 ఇళ్లను పేదలకు అందించబోతున్నాం : ప్రత్తిపాటి.**
- **గత పాలకులు పేదల జీవితాశయంతో వ్యాపారం చేసి తమ ఖజానా నింపుకున్నారు : ప్రత్తిపాటి**
- **కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తైతే జిల్లాలో 11,200 పూర్తయ్యాయి : కలెక్టర్ కృతికా శుక్లా**
- **కలెక్టర్ కృతికా శుక్లాతో కలిసి అర్హులైన పేదకుటుంబాలకు ఇంటి నిర్మాణ పత్రాలు అందించిన మాజీమంత్రి ప్రత్తిపాటి.**





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 12:** చిలకలూరిపేట : అందరికీ ఇళ్లు అందించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నారని, పేదల సొంతింటి కలను సాకారం చేసి, వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే ఆయన జీవితాశయమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. కలెక్టర్ కృతికా శుక్లాతో కలిసి పట్టణంలోని 207 పేద కుటుంబాలకు బుధవారం ఆయన ఇంటి నిర్మాణ మంజూరు పత్రాలను అందించారు. ఒక కుటుంబంతో కలిసి కొత్తగానిర్మించిన ఇంట్లోకి గృహ ప్రవేశం చేసిన ప్రత్తిపాటి.. కలెక్టర్ తో కలిసి ఆ ఇంట్లో దీపం వెలిగించి, లబ్ధిదారుల్ని సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి, కలెక్టర్ కృతికా శుక్లా ప్రజల్ని ఉద్దేశించి ప్రసంగించారు.

**జనవరి నాటికి పేదలకు 1148 ఇళ్లు అందిస్తాం..**

పేదల సొంతింటి కలని కూటమిప్రభుత్వం కేవలం 17నెలల్లో నిజం చేసిందని, నేడు రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల గృహప్రవేశాలు జరగడం దేశమే గర్వించాల్సిన అంశమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. పట్టణంలోని 207 కుటుంబాలకు ఇంటి నిర్మాణ పత్రాలు అందించడం ఎంతో సంతోషాన్నిచ్చిందని, ఇళ్లను సకాలంలో నిర్మించి నివాసముంటేనే ప్రభుత్వలక్ష్యం నెరవేరుతుందన్నారు. జనవరినాటికి నియోజకవర్గంలో మరో 1148 ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి పేదకుటుంబాలకు అందించాలనే బృహత్తర లక్ష్యంతో ఉన్నట్టు ప్రత్తిపాటి చెప్పారు. సొంతస్థలంలో ఇళ్లు నిర్మించుకునేవారికి కూటమి ప్రభుత్వం రూ.2.50 లక్షల వరకు అందిస్తోందని, ఆసొమ్ము లబ్ధిదారులు తిరిగి చెల్లించే పనిలేదన్నారు. అలానే ఇంటినిర్మాణానికి అవసరమైన ఇసుకను ప్రభుత్వమే అందిస్తోందని, ఉచిత ఇసుక విధానంతో రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణరంగం కూడా బలోపేతమవుతుందన్నారు. స్థలం లేనివారికి ప్రభుత్వం త్వరలోనే ఉచితంగా స్థలాలు మంజూరు చేయనుందని, పట్టణాల్లోని పేదలకు 2 సెంట్లు, గ్రామీణప్రాంతాల్లోని వారికి 3 సెంట్ల ఉచిత స్థలం అందిస్తుందని ప్రత్తిపాటి తెలిపారు. పేదల గృహసముదాయాల్లో నిరంతర విద్యుత్, తాగునీరు, అన్నిరకాల మౌలిక వసతుల కల్పనకు కూటమిప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఇళ్ల లబ్ధిదారులు తమకు కేటాయించిన నివాసాల్లో హాయిగా జీవించవచ్చని ప్రత్తిపాటి చెప్పారు. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ సంక్షేమపథకాలు అందడంతో పాటు.. సకాలంలో వారి సొంతింటి కలలు నిజమవుతున్నాయని ప్రత్తిపాటి చెప్పారు.

**పేదల జీవితాశయంతో వ్యాపారం చేసి, తమ ఖజానా నింపుకున్న ఘనులు వైసీపీనేతలు**

పేదల ఇళ్ల నిర్మాణం పేరుతో గతంలో ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించిన అవినీతి మంత్రి అంతులేని అవినీతికి పాల్పడ్డారని, వారి జీవితాశయంతో వ్యాపారం చేసి తమ ఖజానా నింపుకున్నారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నివాసానికి పనికిరాని స్థలాలిచ్చి పేదల జీవితాలతో ఆటలాడి, తమ జేబులు నింపుకున్న ఘనత వైసీపీనేతలకు దక్కుతుందన్నారు.

**పేదలు తమకు మంజూరైన ఇళ్లనిర్మాణం పూర్తిచేస్తేనే మరలా ఇళ్లు కేటాయిస్తారు: కలెక్టర్**

ప్రభుత్వం తమకు కేటాయించిన ఇళ్లను లబ్ధిదారులు సకాలంలో వెంటనే నిర్మించుకోవాలని, నాణ్యమైన నిర్మాణ సామగ్రిని వినియోగించి ఇళ్లు నిర్మించుకుంటేనే ప్రభుత్వాలు అందించే ఆర్థికసాయం సకాలంలో అందుతుందని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా తెలిపారు. ప్రతి కుటుంబం తమకు మంజూరు చేసిన ఇళ్లను త్వరగా పూర్తిచేస్తేనే, మరలా అర్హులైన వారికి ప్రభుత్వాల నుంచి ఇళ్లు కేటాయింపు జరుగుతుందన్నారు. నేడు పండుగ వాతావరణంలో ముఖ్యమంత్రి 3 లక్షల సామూహిక గృహప్రవేశాలు జరిపించారని, ఆ క్రమంలో పల్నాడు జిల్లాలో కూటమిప్రభుత్వం వచ్చాక 11,200 ఇళ్లనిర్మాణం పూర్తైందని, చిలకలూరిపేట నియోజకవర్గంలో 1418 పూర్తయినట్టు కలెక్టర్ వివరించారు. మొంథా తుపాన్ ప్రభావం నుంచి ప్రజల్ని కాపాడటంలో యంత్రాంగం, ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేసిందని కలెక్టర్ తెలిపారు. గతంలో ఇక్కడ జాయింట్ కలెక్టర్ గా పనిచేశానని, అప్పటికీ, ఇప్పటికీ అభివృద్ధిలో జిల్లాలో, నియోజకవర్గంలో చాలా మంచి మార్పు వచ్చిందన్నారు.
ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధులత, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, నెల్లూరి రంజిత్, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ ముఖ్య నాయకులు, డి.ఈ అబ్దుల్ రహీమ్, హౌసింగ్ బోర్డు పిడి బండారు శివలింగం, ఏఈ విజయ్ కుమార్, , ఏఈ లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వైద్య కళాశాలలపై.. జగన్ అండ్ కో తాడేపల్లి దొంగల ముఠా అసత్య ప్రచారం..

**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 12.**మీడియా సమావేశంలో జగన్ పై తీవ్ర విమర్శలు చేసిన..రాష్ట్ర అధికార ప్రతినిధి.దర్శనపు శ్రీనివాస్..ఈరోజు గుంటూరు నగరం అమరావతి రోడ్ లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్ .. మీడియా సమావేశం ఏర్పాటు చేశారు..ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జగన్ అధికారంలో ఉన్న సమయంలో 2021లొ కేంద్ర ప్రభుత్వం 17 వైద్య కళాశాలలు మంజూరు చేశారు ఈ కళాశాలలన్నిటిని సక్రమంగా నిర్వహించలేక కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వేలకోట్ల రూపాయలు నిధులు పక్కదారి పట్టించి తన నియోజకవర్గం పులివెందులలో మాత్రమే దాదాపుగా 400 కోట్ల రూపాయలు నిధులు ఖర్చు చేసి అక్కడ వైద్య కళాశాలను నిర్మించారు ఇంకా మిగతా 16 చోట్ల గాలికి వదిలేసిన జగన్ ప్రభుత్వం... ముఖ్యంగాఉమ్మడి గుంటూరు జిల్లాలో బాపట్ల వైద్య కళాశాలకు 530 కోట్లు కేటాయిస్తే అసలు పనులే మొదలు పెట్టకుండా దాదాపుగా 22.10కోట్ల రూపాయలు నిధులు లూటీ చేశారు. పిడుగురాళ్లలో కొంతవరకు నిర్మించారు అక్కడ నిధులు గోల్మాల్ జరిగాయని తెలుస్తుంది..ఇంకా ఏజెన్సీ పార్వతీపురం ప్రాంతంలో అయితే సెంటు భూమిని కూడా కేటాయించకుండా గిరిజన విద్యార్థులకి ద్రోహం చేసిన చరిత్ర జగన్మోహన్ రెడ్డి ది.. 17 కళాశాలలు కేటాయిస్తే దానిలో ఆరు మాత్రమే అరాకొర పనులు పూర్తి చేసి మిగతా 11 కళాశాలలు ప్రారంభమే కాలేదు సాక్షదారాలతో సహా మీడియాకు చూపిన దర్శనపు శ్రీనివాస్..

పిపిపి పద్ధతి అంటే పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్.. ఈ వైద్య కళాశాలలో భూమి యాజమాన్యం నియంత్రణ మొత్తం ప్రభుత్వానిదే.. ప్రైవేట్ సంస్థ కేవలం నిర్మాణ పరికరాల ఏర్పాటు నిర్వహణ బాధ్యతలను కొంతకాలం మాత్రమే నిర్వహిస్తుంది.. ఆసుపత్రులలో 70 శాతం పడకలు పూర్తిగా ఉచితం.. ఎన్టీఆర్ వైద్య సేవ ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలు కింద చికిత్స అందుతుంది.. కేవలం 30 శాతం పడకలకే చార్జీలు వసూలు చేస్తారు.. ప్రతి కాలేజీకి 150 ఎంబిబిఎస్ సీట్లు.. 24 పీజీ సీట్లు.. రాష్ట్రం మొత్తం మీద 1500 ఎంబిబిఎస్ సీట్లు.. 240 పిజి సీట్లు రాష్ట్రంలో విద్యార్థులకు అందుబాటులో ఉంటాయని శ్రీనివాస్ తెలిపారు..అదేవిధంగా రిజర్వేషన్ విషయంలో ఎస్సీ ఎస్టీ బీసీ ఈడబ్ల్యూఎస్ కేటగిరి చెందిన విద్యార్థులకు.. యధాతధంగా సీట్లు.. ఈ విషయాలన్నీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తాడేపల్లి దొంగలు ముఠాకి తెలుసు.. అయినా కానీ కూటమి ప్రభుత్వంపై ముఖ్యంగా మా భారతీయ జనతా పార్టీ మంత్రి పై అసత్య ప్రచారాలు చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుట్ర పన్నుతుంది.. గతంలో రాజధాని రైతులకి మద్దతు ఇచ్చినందుకు సత్య కుమార్ పై జగన్మోహన్ రెడ్డి మరియు తాడేపల్లి దొంగలు ముఠా కక్షగట్టారని శ్రీనివాస్ తెలిపారు.. అమాయకులైన పేద విద్యార్థులను రెచ్చగొట్టి ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమం పేరుతో.. వైద్య కళాశాలపై ప్రజలలో తప్పుడు సంకేతాలు పంపిస్తున్నారు.. ఈ ఆరోపణలను ప్రజలు నమ్మవద్దని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఎంతో అండగా ఉందని.. ప్రజలకు ఏ సమస్య వచ్చినా దేశంలో నరేంద్ర మోడీ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రజలకు అండగా ఉంటారని.. తాడేపల్లి దొంగల ముఠా అసత్య ప్రచారాలను రాష్ట్రంలో ఉన్న విద్యార్థులు గాని వారి తల్లిదండ్రులు గాని నమ్మవద్దని శ్రీనివాస్ మీడియా సమావేశంలో ఏర్పాటు చేసి ప్రజలకు నిజాలు తెలిపారు..ముఖ్యంగా గుంటూరు జిల్లాలో వైకాపా నాయకులు అంబటి రాంబాబు మీడియా సమావేశాలలో.. కూటమి ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయటం నిజాలను ఒప్పుకోలేని నాయకులు అబద్దాలతోనే జీవిస్తారని.. అబద్ధాల అంబటి రాంబాబుకు.. ప్రజలే తగిన బుద్ధి చెబుతారని శ్రీనివాస్ తెలిపారు.. ప్రజలకు రెండు చేతులు జోడించి నమస్కరించి విజ్ఞప్తి చేస్తున్నాం.. సత్య కుమార్ నిర్వహించే శాఖ వైద్య ఆరోగ్యశాఖ ఆయన నిప్పులాంటిమనిషి ఆయన శాఖలో తాడేపల్లి దొంగలు ముఠా వేలు పెడితే కాళీ బూడిదైపోతారని.. దర్శనపు శ్రీనివాస్ గట్టిగా హెచ్చరించారుఅదేవిధంగా ప్రజలు అసత్య ప్రచారాలను నమ్మవద్దని.. తెలుపుతూ ఈ మీడియా సమావేశంలో.. బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులుచెరుకూరు తిరుపతి రావు.. జిల్లా ప్రధాన కార్యదర్శిరామకృష్ణ .. మరో ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులుధారా అంబేద్కర్ ..సత్యనారాయణ రాజు .ఇంకా బిజెపి పార్టీ నాయకులుకార్యకర్తలు ఈ మీడియా సమావేశంలో పాల్గొన్నారు..



# మసీదు నిర్మాణానికి శంకుస్థాపన...ఎమ్మెల్యే నసీర్..





**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 12.**రాష్ట్రంలో మసీదుల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. స్థానిక లాలాపేట పాత బస్టాండ్ సెంటర్ లో ఇక్బాల్ మసీదు పునర్మిర్మాణానికి ఆదివారం ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇక్బాల్ మసీదు నిర్మాణానికి వ్యక్తిగతంగానూ, ప్రభుత్వపరంగానూ తన వంతు సహాయ సహకారాలు పూర్తిగా ఉంటాయని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ముస్లిం అభ్యున్నతికి, ఆర్థిక ప్రగతికి కూటమి సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో చ్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో ఇమామ్ లు , మౌజన్లకు ఇవ్వాల్సిన గౌరవ వేతనం కూడా ఎగనామం పెట్టారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.45 కోట్లు గౌరవ వేతనం విడుదల చేశామని చెప్పారు. ప్రస్తుత ఆర్థిక బడ్జెట్ లో ముస్లింల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేల కోట్లకుపైగా నిధులు కేటాయించిందని తెలిపారు. హజ్ యాత్రకు వెళ్లే వారి కోసం విజయవాడలో హజ్ యాత్ర నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఉర్దూ భాషాభివృద్ధికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో మస్జిద్ కమిటీ అధ్యక్షులు అన్సారీ, ముఫ్తీ ముజహిద్, ముఫ్తీ ఇనాయత్తుల, హాఫిజ్, చీష్టి, సలీం, హాజీ తయాబ్, ఖాసీం, ఫరూక్, గౌస్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి లాంటి పార్టీ అధికారంలో ఉంటేనే బిడ్డలైన కార్యకర్తల భవిష్యత్ కు తిరుగుండదు : ప్రత్తిపాటి

- **మన నాయకుడి కష్టం.. కృషిలోనే రాష్ట్ర భవిష్యత్.. పార్టీ భవిష్యత్ ఇమిడిఉన్నాయనే నిజాన్ని ప్రతి కార్యకర్త గుర్తించాలి**
- **ప్రభుత్వ పనితీరు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమం, రాష్టానికి వస్తున్న పెట్టుబడులపై విస్తృత ప్రచారం జరగడం లేదనే అసంతృప్తితో అధినేత ఉన్నారు.**
- **చంద్రబాబు కష్టాన్ని గుర్తించి, వ్యక్తిగత అభిప్రాయాలు, అసంతృప్తులు పక్కనపెట్టి, సుదీర్ఘ లక్ష్యం కోసం కలిసికట్టుగా పనిచేద్దాం**
- **నియోజకవర్గస్థాయి మండల, క్లస్టర్, బూత్, యూనిట్, గ్రామ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి**





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, నవంబర్ 12:**
చిలకలూరిపేట: తల్లి లాంటి పార్టీ అధికారంలో ఉంటే ఎప్పటికైనా బిడ్డల్లాంటి కార్యకర్తలకు తప్పక న్యాయం జరుగుతుందని, వారి భవిష్యత్ కు తిరుగు ఉండదని, ఈ సత్యాన్ని టీడీపీ కార్యకర్తలు, నాయకులు విధిగా గ్రహించాలని, మన నాయకుడు చంద్రబాబు మన పనితీరు సరిగా లేదని బాధపడుతున్నారని, చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కేడర్ చురుగ్గాలేదనే అసంతృప్తితో అధినేత ఉన్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్ లో జరిగిన నియోజకవర్గస్థాయి మండల, పట్టణ, క్లస్టర్, యూనిట్, బూత్, గ్రామ, వార్డు కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యఅతిథి హెూదాలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. నియోజకవర్గ పరిశీలకురాలు దాసరి ఉషారాణితో కలిసి తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేసిన ప్రత్తిపాటి.. పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతర కేక్ కటింగ్ చేసి మైకుల చేత ప్రమాణ స్వీకారం అనంతరం పార్టీశ్రేణుల్ని ఉద్దేశించి కీలకోపన్యాసం చేశారు.

. తెలుగుదేశంతో పాటు మిత్రపక్షాలైన కూటమిపార్టీలను గౌరవించాలని, అప్పుడే మన నాయకుడు రాష్ట్రం కోసం, ప్రజల కోసం పడుతున్న శ్రమకు సార్థకత చేకూరుతుందని ఈ విషయాన్ని పార్టీ శ్రేణులు గుర్తించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కార్యకర్తల్లో అసంతృప్తి ఉన్నమాట వాస్తవమేనని, కానీ ఎక్కడ లోపముందో వారు కూడా గమనించాలన్నారు. వ్యక్తిగత అభిప్రాయాలు, భేషజాలతో పార్టీకి నష్టం కలిగించే ఆలోచనల్ని అందరూ విడనాడాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు నాయకుడి కష్టాన్ని గుర్తించకుండా స్వప్రయోజనాలతో వ్యవహరిస్తున్నారన్నారు. ఇదే విధానం కొనసాగితే శ్రేణులతో పాటు పార్టీకి కూడా నష్టం వాటిల్లుతుందన్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెప్పినట్టు కూటమిప్రభుత్వం 15 ఏళ్లు అధికారంలో ఉంటే, మూడు పార్టీల శ్రేణులకు ఎనలేని మేలు కలుగుతుందన్నారు.

**రాష్ట్రం, ప్రజలకోసం పదవులు, ప్రాధాన్యత అంశాల కోసం అసంతృప్తి, అసమ్మతి సరికాదు..**

పదవులు ఉన్నా లేకున్నా ఐక్యత చాలా ముఖ్యమన్న ప్రత్తిపాటి. ప్రతిపక్ష పార్టీ చేస్తున్న విషప్రచారాన్ని సమర్థవంతంగా తిప్పికొట్టడంలో కూడా పట్టుదలతో పనిచేయాలన్నారు. చంద్రబాబు, లోకేశ్ లు దేశంలో ఏ ముఖ్యమంత్రి, ఏ ప్రభుత్వం చేయని విధంగా రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు రేయింబవళ్లు తీవ్రంగా శ్రమిస్తోంది మన భవిష్యత్, రాష్ట్ర భవిష్యత్ కోసమేననే నిజాన్ని అందరూ అంగీకరించాలన్నారు. వయసును, ఆరోగ్యాన్ని ఖాతరు చేయకుండా ఆయన ఎవరికోసం కష్టపడుతున్నారో తెలుసుకోకపోతే మొదటికే మోసం వస్తుందన్నారు. మూడుపార్టీలు అధికారంలో ఉన్నప్పుడు పదవుల సర్దుబాటులో చిన్నచిన్న అసంతృప్తులు ఉంటాయని, ఈ రోజు కాకుంటే రేపైనా న్యాయం జరుగుతుందనే నమ్మకంతో పనిచేయాలి గానీ, అసంతృప్తి, అసమ్మతితో వ్యవహరించడం మంచి పద్ధతి కాదన్నారు.

**పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయి పర్యటనలతో పాటు సోషల్ మీడియాలోనూ వైసీపీకి చెక్ పెట్టి పైచేయి సాధించాలి**

ఈ ఐదేళ్లలో చిలకలూరిపేట నియోజకవర్గంలో ఇది లేదు అనే విధంగా అభివృద్ధి చేయాలన్న పట్టుదలతో ఉన్నట్టు చెప్పిన ప్రత్తిపాటి, ప్రభుత్వం ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్య వీడిపోతే, అభివృద్ధి, సంక్షేమంలో రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తుందన్నారు. సామాజిక పింఛన్ల పంపిణీలో ఏపీనే టాప్ లో ఉందన్న ప్రత్తిపాటి. తల్లికి వందనం సహా అధినేత సమర్థంగా అమలుచేస్తున్న పథకాల్ని ప్రజల్లోకి తీసుకెళ్తే, ఓటు బ్యాంకు పెంచుకోవడం పెద్దకష్టం కాబోదన్నారు. గత ఎన్నికల్లో నమోదైన ఓట్ షేర్ కంటే అదనంగా 10 శాతం పెరిగేలా ప్రతి కార్యకర్త, నాయకుడు విధిగా ప్రజలతో మమేకం కావాల్సిందేనని, ముఖ్యంగా పేదల సేవలో (పింఛన్ల పంపిణీ) కార్యక్రమంలో అందరూ పాల్గొనాల్సిందేనని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. టీడీపీ శ్రేణులు క్షేత్రస్థాయిలో చురుగ్గా వ్యవహరించడంతో పాటు.. సోషల్ మీడియాలో వైసీపీ దుష్ప్రచారానికి చెక్ పెట్టడంలో మనదే పైచేయి అయ్యేలా మైండ్ కి పనిచెప్పాలన్నారు. పార్టీఆదేశాలు ఇవ్వకముందే వ్యక్తిగత అంశాల జోలికి పోకుండా, దుష్ప్రచారం చేయకుండా కేవలం పార్టీ ప్రజలకు చేస్తున్న మంచినే ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ముఖ్యమంత్రి గారిని రిక్వెస్ట్ చేసుకుంటూ ఎప్పటికప్పుడు నియోజకవర్గానికి వీలైనన్ని నిధులు సాధించే ప్రయత్నం చేస్తున్నట్టు ప్రత్తిపాటి స్పష్టంచేశారు.

కార్యక్రమానికి విచ్చేసిన పసుపు శ్రేణులకు భోజన ఏర్పాట్లు చేయించిన ప్రత్తిపాటి... వారితో మాట్లాడుతూ అక్కడే భోజనం చేశారు

# తెలుగుదేశం పార్టీకి అస్తి బలమైన కార్యకర్తలే.. ఎమ్మెల్యే గళ్ళా మాధవి..





**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 12.**గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే గళ్ళా మాధవి కార్యకర్తలతో ముఖాముఖి" కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని వివిధ డివిజన్లకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలు ఎమ్మెల్యే గళ్ళా మాధవి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మీడియాతో మాట్లాడుతూ...

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం అనేది తెలుగుదేశం పార్టీకి ఎప్పటి నుంచీ కంచుకోట. ఈ కంచుకోట బలంగా నిలవడానికి కారణం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు. కార్యకర్తలతో నిరంతరం సంబంధం కొనసాగిస్తూ, వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం పార్టీ బలపర్చే మార్గం అని తాను నమ్ముతున్నానని, అందుకే ప్రతి బుధవారం ఈ 'కార్యకర్తలతో ముఖాముఖి' కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తూ ఉన్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గత వారంలో కార్యకర్తలు సూచించిన సమస్యలను, సలహాలను సమీక్షించి చాలా అంశాలను ఇప్పటికే పరిష్కరించినట్లు తెలిపారు. ఈ వారం కూడా కార్యకర్తల నుండి వచ్చిన కొత్త సూచనలను త్వరితగతిన పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని చెప్పారు. కార్యకర్తలే పార్టీకి ప్రాణం. వారితో సమీపంగా ఉండి ప్రతి సమస్యపై స్పందించడమే మా ధ్యేయం. అందరి సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముందుకు సాగుతుంది" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. అదే విధంగా గురువారం తెలుగుదేశం పార్టీ కమిటీల ప్రమాణ స్వీకారం జరగనున్న సందర్భంగా, డివిజన్ ప్రెసిడెంట్లు మరియు కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఇళ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్..





**పెన్ పవర్, గుంటూరు, నవంబర్, 12.**
పేదల సొంతింటి కల సాకారానికి పునాదులు వేశామని, ఇది కేవలం శంకుస్థాపనలు మాత్రమే కాదని, పేదల ఆత్మగౌరవమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా స్థానిక తూర్పు నియోజకవర్గంలోని శారదాకాలనీ, పాత గుంటూరు ప్రాంతాల్లో గృహ నిర్మాణాలకు ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా కేవలం 17 నెలల కాలంలో 3 లక్షలకుపైగా గృహ నిర్మాణాలకు చేపట్టడం చరిత్రాత్మకమని అన్నారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఒక్క ఇల్లు కూడా నిర్మించిన దాఖలాలు లేవని విమర్శించారు. గత తెలుగుదేశం పార్టీ హయాంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్మించిన టిడ్కో గృహాలను సైతం జగన్ శిథిలం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద ఇళ్ల నిర్మాణానికి వేగవంతంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఇది సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ పని తీరుకు నిదర్శనమని చెప్పారు. రాష్ట్రంలో నిరుపేదల జీవనోపాధుల మెరుగుదలకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇంటి నిర్మాణమనేది సంతోషాలకు వారధి అని తెలిపారు. ఇది భావితరాలకు అందించే భద్రత అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు చిట్టబత్తిన చిట్టిబాబు, గొల్ల ప్రభాకర్, మహంకాళి నరసింహారావు, వంగర ఏడుకొండలు, నవీన్, డివిజన్ అధ్యక్షులు గుడిమెట్ల దయారత్నం, శ్యామ్, బాబురావు, కాకర్ల శ్యామ్,పొడలి వెంకటేశ్వర్లు, చిన్న బాలకోటయ్య, జయరాం, మోస్యః, జాక్రా తదితరులు పాల్గొన్నారు.

## సిరాజ్ స్ఫూర్తితో టీమిండియాలోకి వస్తా.. భారత అండర్-19 జట్టులో హైదరాబాద్ ఫాస్ట్ బౌలర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ట్రై సిరీస్ కోసం బీసీసీఐ ఇండియా అండర్19-% ఏ, ఇండియా అండర్19 - బి జట్లను మంగళవారం (నవంబర్ 11) ప్రకటించింది. ఈ సిరీస్‌లో ఇండియా అండర్19%-% ఏ, ఇండియా అండర్19%-% బి జట్లతో పాటు అఫ్ఘనిస్తాన్ అండర్-19 మూడో జట్టుగా పాల్గొంటుంది. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ వేదికగా ఈ నెల 17 నుంచి 30 వరకు జరిగే ఈ ముక్కోణపు సిరీస్ జరుగుతుంది. జూనియర్ క్రికెట్‌లో దుమ్మురేపుతున్న హైదరాబాద్ యంగ్‌స్టర్ ఆరోన్ జార్జ్‌కు నేషనల్ టీమ్‌కు నాయకత్వం వహించే అరుదైన అవకాశం దక్కింది. ఇండియా అండర్19%-% బి జట్టుకు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు.ఈ ట్రై సిరీస్ లో చెప్పుకోదగ్గ విషయం ఏంటంటే.. హైదరాబాద్ నుండి మరో క్రికెటర్ అండర్-19 ఇండియా ఏ టీంలోకి ఎంట్రీ ఇచ్చాడు. నాంపల్లి మల్లెపల్లికి చెందిన మహమ్మద్ మాలిక్ ను బీసీసీఐ అండర్-19 ఏ టీమ్ లో అవకాశం కల్పించింది. ఈ హైదరాబాద్ ఫాస్ట్ బౌలర్ ఇటీవలే జరిగిన అండర్- 19 వినూ మాంకడ్ ట్రోఫీలో టాప్ వికెట్ టేకర్ గా నిలిచి జట్టులో స్థానం సంపాదించాడు. మహమ్మద్ మాలిక్ భారత అండర్ 19 జట్టుకు ఎంపిక కావడంతో అతని తండ్రి మహ్మద్ అబ్దుల్ లక్డికపుల్ లో కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి సెలెబ్రశాం చేసుకున్నారు. ఇండియన్ పాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ ప్రేరణతో ప్రాక్టీస్ చేసి, అండర్ 19 టీమ్ కు సెలెక్ట్ అయినట్లు మహమ్మద్ మాలిక్ తెలిపారు. ఈ నెల 17న బెంగళూరు వేదికగా ఆఫ్ఘనిస్తాన్ తో జరగనున్న సిరీస్ లో పాల్గొననున్నట్లు మాలిక్ అన్నారు. భవిష్యత్తులో ఇండియన్ టీమ్ కు ప్రాతినిధ్యం వహించడం తన డ్రీమ్ అని.. ఆ దిశగా తాను మెరుగైన ప్రదర్శన ఇస్తానని మాలిక్ స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు చెందిన వికెట్ కీపర్ ఆర్.అలంకృత్, వాఫీ కచ్చి ఇండియా%-%ఎ టీమ్‌లో చోటు దక్కించుకున్నారు. ఈ జట్టుకు విహాన్ మల్హోత్రా కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు.

**ఇండియా అండర్-19 A స్క్వాడ్:**
విహాన్ మల్హోత్రా ( కెప్టెన్), అభిజ్ఞాన్ కుందు (వైస్ కెప్టెన్, వికెట్ కీపర్), వాఫీ కచ్చి, వంశ్ ఆచార్య, వినీత్, లక్ష్య రాయ్చందనీ, రాపోల్ (వికెట్ కీపర్), కనిష్క్ చౌహాన్, ఖిలాన్ పటేల్, అన్మోల్జీత్ సింగ్, మహ్మద్ ఎనాన్, హెనిల్ పటేల్, అశుతోష్ మహీదా, ఆదిత్య రావత్, మహ్మద్ మాలిక్

**భారత U19 B స్క్వాడ్:**
ఆరోన్ జార్జ్ (కెప్టెన్), వేదాంత్ త్రివేది (వైస్ కెప్టెన్), యువరాజ్ గోహిల్, మౌల్యరాజ్‌సిన్హ్ చావ్డా, రాహుల్ కుమార్, హర్వాన్ష్ సింగ్ (వికెట్ కీపర్), అన్వయ్ ద్రవిడ్ (వికెట్ కీపర్), RS అంబరీశ్, బీకే కిషోర్, పుష్పక్, హేమ్చుదేశన్, ఉదవ్ మోహన్, ఇషాన్ సూద్, దీపేష్, రోహిత్ కుమార్ దాస్ (CAB)

## రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్యాన్స్‌కు బిగ్ షాక్.. చిన్నస్వామిలో మ్యాచ్‌లు లేనట్టే.. కొత్త వేదిక ఎక్కడంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఫ్యాన్స్ కు బిగ్ షాక్. 32000 సీటింగ్ కెపాసిటీ ఉన్న చిన్నస్వామి స్టేడియంలో ఇకపై క్రికెట్ ఆడే సూచనలు కనిపించడం లేదు. 2025 జూన్ 4న చిన్నస్వామి స్టేడియంలో విషాదం చోటు చేసుకోవడమే ఇందుకు కారణం. చిన్నస్వామి స్టేడియంలో ఐపీఎల్ విజయోత్సవ వేడుకల తర్వాత జరిగిన తొక్కిసలాటలో 11 మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. ఈ పరిణామం తర్వాత భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు రిపీట్ కాకుండా చూసేందుకు చర్యలు చేపట్టాలని కర్ణాటక ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఐపీఎల్ 2026లో ఆర్సీబీ తమ హోమ్ మ్యాచ్ లు చిన్నస్వామి స్టేడియంలో ఆడే అవకాశాలు లేనట్టు వార్తలు వస్తున్నాయి. హోమ్ గ్రౌండ్ లో మ్యాచ్ లు లేకపోవడం ఏ జట్టుకైనా బ్యాడ్ న్యూస్. ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఆడబోయే తమ మ్యాచ్ లు పుణే వేదికగా పుణే గహుంజేలోని మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ (ఎంసిఎ) స్టేడియంలో జరిగే అవకాశం ఉంది. ముంబై క్రికెట్ అసోసియేషన్ కమలేష్ పిసల్ మాట్లాడుతూ.. "పూణేలో ఆర్సీబీ మ్యాచ్ లకు ఆతిథ్యమివ్వడం ఇంకా చర్చల్లో ఉంది. ఈ విషయం ఇంకా ధృవీకరించబడలేదు. తొక్కిసలాట కారణంగా కర్ణాటకలో సమస్య ఉంది. వారు వేరే వేదిక కోసం చూస్తున్నారు. మేము మా స్టేడియంలో మ్యాచ్ లు ఆడుకోమని ఆఫర్ ఇచ్చాము". అని ముంబై క్రికెట్ అధికారి ఒకరు అన్నారు. ఇటీవలే జరిగిన మహిళల వరల్డ్ కప్ మ్యాచ్ లు కూడా చిన్నస్వామి స్టేడియంలో నిర్వహించలేదు. ఈ స్టేడియంలో జరగాల్సిన ఐదు మ్యాచ్‌లను నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంకు తరలించారు. చిన్నస్వామి ఈ స్టేడియాన్ని మరపిస్తూ బెంగళూరులో అతి పెద్ద క్రికెట్ స్టేడియాన్ని నిర్మించబోతున్నారు. భవిష్యత్తులో బెంగళూరు నగరంలో కొత్త క్రికెట్ స్టేడియం ఏర్పాటు కానుంది. ఈ స్టేడియం సూర్య సిటీ, బొమ్మసంద్రలో ఉంటుంది. స్టేడియం సీటింగ్ కెపాసిటీ 80,000 కావడం విశేషం. ఇండియాలోనే రెండో అతిపెద్ద క్రికెట్ స్టేడియంగా మారనుంది.ఎం.చిన్నస్వామి స్టేడియంలో జరిగిన తొక్కిసలాట తర్వాత బెంగళూరు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య బొమ్మసంద్రలోని సూర్య సిటీలో రూ.1,650 కోట్లతో మెగా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ఆమోదించారు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియం తర్వాత ఇండియాలో ఇదే అతి పెద్ద స్టేడియంగా మారనుంది. చిన్నస్వామి స్టేడియం కెపాసిటీ 32,000 కాగా.. 17 ఎకరాల్లో విస్తరించి ఉంది.

## కోహ్లీకి కలిసొచ్చిన బాబర్ ఫెయిల్యూర్.. వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్-5లోకి



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ లో టాప్-5 లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఇటీవలే ఆస్ట్రేలియాతో జరిగిన తొలి రెండు వన్డేల్లో డకౌటైన విరాట్.. టాప్-5లో చోటు కోల్పోయి ఆరో స్థానానికి పడిపోయాడు. పాకిస్థాన్ బ్యాటర్ బాబర్ అజామ్ శ్రీలంకతో జరిగిన తొలి వన్డేలోకి విఫలం కావడం విరాట్ కు కలిసొచ్చింది. బుధవారం (నవంబర్ 12) ఐసీసీ ప్రకటించిన లేటెస్ట్ ర్యాంకింగ్స్ లో ఒక స్థానం ఎగబాకి కోహ్లీ ఐదో స్థానంలో నిలిచాడు. మరోవైపు బాబర్ అజామ్ రెండు స్థానాలు దిగజారి ఏడో ర్యాంక్ కు పడిపోయాడు. టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ లో అగ్ర స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఆస్ట్రేలియా పై ఇటీవలే జరిగిన వన్డే సిరీస్ లో సత్తా చాటిన రోహిత్.. 38 ఏళ్ళ వయసులో వన్డేల్లో నెంబర్ ర్యాంక్ కు చేరుకొని చరిత్ర సృష్టించాడు. ఈ సిరీస్ కు ముందు మూడో స్థానంలో ఉన్న హిట్ మ్యాన్.. రెండు స్థానాలు ఎగబాకి నెంబర్ స్థానానికి చేరుకోవడం విశేషం. అంతేకాదు వన్డేల్లో అతి పెద్ద వయసులో నెంబర్ ర్యాంక్ అందుకున్న ప్లేయర్ గా రికార్డులకెక్కాడు. సహచర ప్లేయర్ శుభమాన్ గిల్ నాలుగో స్థానంలో ఉన్నాడు. ఆఫ్ఘనిస్తాన్ ప్లేయర్ ఇబ్రహీం జద్రాన్ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. శ్రేయాస్ అయ్యర్ ఒక స్థానం మెరుగుపర్చుకొని తొమ్మిదో స్థానంలో నిలిచాడు. ఇంగ్లాండ్ తో జరిగిన మూడు వన్డేల సిరీస్ లో అద్భుతంగా రాణించిన డారిల్ మిచెల్ మూడో స్థానంలో నిలిచాడు. శ్రీలంక కెప్టెన్ చరిత్ అసలంక ఒక స్థానం ఎగబాకి ఆరో స్థానానికి చేరుకున్నాడు. ఐర్లాండ్ బ్యాటర్ హ్యారీ టెక్టార్ 8 స్థానంలో ఉండగా.. వెస్టిండీస్ వికెట్ కీపర్ బ్యాటర్ 10 స్థానంలో నిలిచాడు. పాకిస్థాన్ ఓపెనర్ సైన్ అయూబ్ ఏకంగా 18 స్థానాలు ఎగబాకి 36 వ స్థానికి చేరుకోవడం విశేషం.

## ఇకపై ప్రభాస్ ఫోకస్ మొత్తం ఆ రెండింటి పైనే!



రెజీనా కసాండ్రా యొక్క తాజా ఫోటోషూట్ 'లిల్లీ విల్లీ' చుట్టూ సందడి చేస్తుంది





రుక్మిణి వసంత్ శైలి అంతిమ లక్ష్యం

తెలుగు సినిమా ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న నేపథ్యంలో ప్రతీ సినిమా పూర్తవడానికి చాలానే కాలం పడుతుంది. క్యాస్టింగ్ నుంచి విజువల్స్ వరకు, వీఎఫ్ఎక్స్ నుంచి ఎడిటింగ్ వరకు అన్నీ టాప్ గా ఉండాలని ప్రతీ విషయంలో జాగ్రత్త తీసుకోవడంతో భారీ బడ్జెట్ సినిమాలన్నీ బాగా ఆలస్యమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే స్టార్ హీరోలు ఒక్కో సినిమా చేయడానికి సుమారు రెండేళ్లు తీసుకుంటున్నారు .

### పలుసార్లు వాయిదా పడ్డ రాజా సాబ్

కానీ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మాత్రం త్వరత్వరగా సినిమాలను పూర్తి చేస్తూ వస్తున్నారు. కనీసం సంవత్సరానికి ఒక సినిమా అయినా రిలీజయ్యేట్టు చూసుకుంటున్నారు ప్రభాస్. గతేడాది కల్కి సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించిన ప్రభాస్, ఈ ఇయర్ రాజా సాబ్ ను ఆడియన్స్ ముందుకు తీసుకొద్దామనుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల మధ్యలో షూటింగ్ లేటవడంతో రాజా సాబ్ వాయిదా పడింది.

### సంక్రాంతి కానుకగా రానున్న రాజా సాబ్

పలు వాయిదాలు పడ్డ తర్వాత రాజా సాబ్ ను డిసెంబర్ లో రిలీజ్ చేద్దామని మేకర్స్ భావించారు. కానీ భారీ సినిమా కావడంతో సంక్రాంతి సీజన్ అయితే ఈ సినిమా ఎక్కువ మంది ఆడియన్స్ కు రీచ్ అవడంతో పాటూ మంచి కలెక్షన్లు వస్తాయని భావించి సినిమాను జనవరి 9న రిలీజ్ చేయాలని మేకర్స్ డిసైడ్ అయ్యారు. ఇదిలా ఉంటే తాజాగా రాజా సాబ్ కు సంబంధించి ప్రభాస్ పోర్షన్ షూటింగ్ పూర్తైందని తెలుస్తోంది.

### రాజా సాబ్ ను పూర్తి చేసేసిన డార్లింగ్

ఇప్పటివరకు ఓ వైపు మారుతి దర్శకత్వంలో రాజా సాబ్ ను, మరోవైపు హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ సినిమాలను చేస్తున్న ప్రభాస్, త్వరలోనే సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో స్పిరిట్ ను మొదలుపెట్టి ఫౌజీ మరియు స్పిరిట్ సినిమాలను ఒకేసారి చేయనున్నట్టు తెలుస్తోంది. ఆల్రెడీ ఫౌజీ ఎప్పుడో మొదలవడంతో ఆ సినిమా త్వరగానే పూర్తయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫౌజీని పూర్తి చేశాక ప్రభాస్ తన ఫోకస్ మొత్తాన్ని స్పిరిట్ పైనే పెట్టనున్నారని సమాచారం. స్పిరిట్ తర్వాత కల్కి2, సలార్2 సినిమాలను చేయనున్నారు ప్రభాస్.

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At Shop No: 9, Bunny Xerox, Rtc Comlex, Kavali, Nellore Dist, Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2835" e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965